నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం
శ్రీ సత్యసాయి
సోమవారం, 03 నవంబర్ 2025
పేజీలు 12





# పగులుతున్న పాపాల పుట్ట..

**వరస కేసులు.. కోర్టు తకరార్లు..**

**పనిచేయించుకొని కార్మికునికి రూ.6 లక్షలు ఎగ్గొట్టిన వైనం..**

**ప్రజా, కార్మిక సంఘాలను సంప్రదించే ఆలోచనలో కార్మికుని కుటుంబం..**

**జిత్తుల మారి సత్తి పై మరో కేసు నమోదు..**




**అనంత నగరంలో కబ్జాకోరుగా.. మోసగాడిగా ప్రాచుర్యం పొందిన సత్తి పాపాల పుట్ట పగులుతోంది.**

అనంతపురం మేజర్ న్యూస్

గతంలోనే ఇతనిపై పలు స్థలాల ఆక్రమణలు, దౌర్జన్యాలకు సంబంధించి వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు కాగా.. తాజాగా సాయినగర్‌లోని ఓ ఆస్పత్రి వ్యవహారంలో తన అనుచరులను వెంటేసుకొని.. జరిపిన దౌర్జన్యకాండ విషయంలో బాధితులు వివిధ సెక్షన్లపై అనంతపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ప్రాథమిక ఆధారాలను పరిశీలించిన టూ టౌన్ పోలీసులు భారత న్యాయ స్మృతి సెక్షన్ 79, సెక్షన్ 324 (3), సెక్షన్ 329 (4), సెక్షన్ 351 కింద ఇతడిపై ఎఫ్ఐఆర్ నమోదు అయ్యింది. వరస కేసులు, కోర్టు తకరారులతో వైరి వర్గాలను భయభ్రాంతులకు గురి చేయడమే నైజాం గా పెట్టుకున్న ఈ జిత్తుల మారి సత్తి ఒక్కొక్క వ్యవహారం వెలుగులోకి వస్తోంది. పనిచేయించుకొని కార్మికునికి ఆరు లక్షలు ఎగ్గొట్టిన వైనం.. ప్రజా, కార్మిక సంఘాలను సంప్రదించే ఆలోచనలో కార్మికుని కుటుంబం.. అనంతపురం నగరంలోని ఓ బహుళ అంతస్తుల భవన కుల్చివేతకు సంబంధించి భవన నిర్మాణ కార్మికునికి సబ్ లీజ్ కి ఇచ్చాడు. మెయిన్ పార్టీ ద్వారా లక్షలాది రూపాయలు ముందుగానే తీసేసుకుని ఒప్పందం చేసుకున్న కార్మికునికి




మిగతా 3లో

## చిత్రావతి జలాశయం వద్ద పర్యాటక సదుపాయాల దుస్థితి!

కరువైన ఆహ్లాదం




08



**ప్రజల ఇబ్బందులు తీరేలా**

# పనుల ప్రణాళికల్ని సిద్ధం చేయండి

**ఎంపీడీఓలు, మున్సిపల్ అధికారులకు పరిటాల శ్రీరామ్ సూచన**

**15వ ఆర్థిక సంఘం నిధులపై అధికారులతో సమావేశం**

**ప్రజల విజ్ఞప్తులను దృష్టిలో పెట్టుకోవాలన్న శ్రీరామ్**

శ్రీ సత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:

ప్రజల ఇబ్బందులు తీరేలా, అలాగే గ్రామాలు, కాలనీల్లో సమస్యలు తీరేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సూచించారు. 15వ ఆర్థక సంఘం నిధుల విడుదల నేపథ్యంలో ఆయన నియోజకవర్గంలోని తాడిమర్రి, బత్తలపల్లి, ధర్మవరం, ముదిగుబ్బ ఎంపీడీఓలు, ధర్మవరం మున్సిపల్ కమిషనర్లతో వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. ధర్మవరంలోని శ్రీరామ్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో మండలాలు, పట్టణానికి చెందిన టీడీపీ ముఖ్య నాయకులు కూడా పాల్గొన్నారు. మండలానికి ఎంత మేర నిధులు రావచ్చు.. వాటితో ఎలాంటి పనులు చేయబోతున్నారన్న అంశాల గురించి చర్చించారు.

మిగతా 2లో

**ధర్మవరంలోని 649 సర్వేనెంబర్ దుస్థితి ఇది**

# ఎప్పుడు దారి దొరికేనో?

**నలువైపులా రోడ్డు ఆక్రమించి గడ్డి సాగు**

**దారి లేక ఇంటి నిర్మాణాలకు తీవ్ర ఇక్కట్లు**

**మరో ' దారి ' లేక స్థలాల వైపు చూడని యజమానులు**

**పూర్తిగా నిలిచిపోయిన క్రయవిక్రయాలు**

**ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు**




శ్రీసత్యసాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:

ఏ ప్రాంతమైన అభివృద్ధి సాధించాలంటే రోడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు ఎంతో అవసరం. అయితే అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని అన్న చందంగా తయారైంది ధర్మవరం పట్టణం చెన్నకేశవపురంలో ని 649 సర్వే నంబర్లు గల హమాలీ కాలనీ. కొందరు అభివృద్ధి కంటకులు ఉన్న రహదారిని ఆక్రమించి ఏకంగా రహదారిపై గడ్డి పెంపకా న్ని ఏర్పాటు చేసుకొని అక్కడి స్థలాల యజమానుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కల్పించే పరిస్థితి ఏర్పడింది. ధర్మవరం పట్టణ పరిధిలోని చేన్నకేశవపురం వద్ద వందల నలభై తొమ్మిది సర్వేనెంబర్ లోని అమాలీ కాలనీ నీ కొందరు వ్యక్తులు రహదారు లను దురాక్రమణ చేసి యథేచ్ఛగా పశువుల కోసం గడ్డి పెంపకాన్ని ఏర్పాటు చేసుకున్నారు.

02

## నేడు డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సీఎండి

అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ :ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ప్రతి సోమవారం డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సీఎండి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంస్థలో మొట్టమొదటిసారిగా డయల్ యువర్ సీఎండి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, వైయస్సార్ కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల వినియోగదారులు మొబైల్ నంబరు: 8977716661కు కాల్ చేయడం ద్వారా తమ విద్యుత్ సమస్యలను నేరుగా సీఎండి దృష్టికి తీసుకువచ్చి, వాటిని పరిష్కరించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రతి సోమవారం ఉదయం 10:00 నుంచి 12:00 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనికోరారు. వినియోగదారులు మొబైల్ నంబరు: 9133331912కు చాట్ చేయడం ద్వారా కూడా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఆ ప్రకటనలో తెలిపారు.

## కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాయదుర్గం

### పెద్ద ఎత్తున మొక్కలు నాటే, పంపిణీ కార్యక్రమం

గుమ్మగట్ట ,మేజర్ న్యూస్: కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 3 జాతీయ సేవా పథక ప్రత్యేక శిబిరం 6వ రోజు కార్యక్రమంలో భాగంగా 75- వీరాపురం గ్రామం నందు వాలంటీర్లు మొక్కలు నాటే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ నాగరాజు చేతుల మీదుగా ప్రారంభించారు. ఇందులో భాగంగా ప్రాథమిక పాఠశాల, మరియు ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం పెద్ద ఎత్తున తులసి, బొప్పాయి, వేప, సరుగుడు మొత్తం 350 మొక్కలను ఇంటింటికి తిరిగి అందజేసి మొక్కలు పెంచవలసిన అవసరాన్ని తెలియజేశారు. పాఠశాల అందాన్ని పెంచడంలో భాగంగా సిమెంటు కుంపట్లలో అందమైన మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి. నారాయణ మాట్లాడుతూ మొక్కలు నాటే కార్యక్రమంలో ఎండను సైతం అధిగమించి వాలంటీర్లు చక్కగా పనిచేసి విజయవంతం చేసారన్నారు. కార్యక్రమానికి



అవసరమైన మొక్కలు అందజేసిన డిప్యూటీ రేంజర్ ఫారెస్ట్ ఆఫీసర్ దీపా మేడమ్ గారికి ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగరాజు, తిప్పే రుద్ర వాలంటీర్లతో కలిసి మొక్కలు నాటి ఉత్సాహపరిచారు. కళాశాల అధ్యాపకులు కిరణ్ జక్కల, విజయ్ కుమార్, లక్ష్మీనారాయణ, నాగరాజా రెడ్డి, చంద్రశేఖర్, ప్రశాంత్, వాచ్మెన్ గంగన్న,అటెండర్ రాజేంద్ర మరియు లక్ష్మీ తదితరులు శిబిరాన్ని సందర్శించి వాలంటీర్లను అభి అభినందించడం జరిగింది.

## ప్రజల ఇబ్బందులు తీరేలా పనుల ప్రణాళికల్ని సిద్ధం చేయండి

▸▸ మొదటి పేజీ తరువాయి

ఇటీవల నియోజకవర్గ వ్యాప్తంగా మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమం నిర్వహించినప్పుడు ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఇందులో గ్రామాల్లో తాగునీరు, స్మశాన వాటికలు, డ్రైనేజీలు, రోడ్లువంటివి ఉన్నాయన్నారు. ముందుగా వీటికి ప్రధాన్యత ఇస్తూ పనుల రూపకల్పన చేయాలని శ్రీరామ్ సూచించారు. ప్రధాన్యత వారిగా పనులు చేపట్టాలన్నారు. ధర్మవరం పట్టణంలోని అన్ని వార్డుల్లో సమస్యలు చెప్పారని.. వాటి పై దృష్టి సారించాలని కమిషనర్ తో అన్నారు. ముందుగా గ్రామాలు, కాలనీల్ని ఒకసారి పరిశీలించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు... ఈ సమావేశంలో కమతం కాటమయ్య, రాళ్లపల్లి షరీఫ్, మహేష్ చౌదరి , పరిసే సుధాకర్, కొత్తపేట ఆది, నాగు ర్ హుసేన్,భీమనేని ప్రసాద్ నాయుడు,మాధవ రెడ్డి,సాయి కృష్ణ, జింక పురుషోత్తం తదితరాలు పాల్గొన్నారు.

## ముగిసిన ఎస్కేయూ ఇంటర్ కాలేజీ గ్రూప్ ఏ క్రీడా పోటీలు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎస్కేయూ అనుబంధ ఇంటర్ కళాశాలల గ్రూప్ ఏ క్రీడా పోటీలు 2025-2026 విద్యా సంవత్సరానికి ఎస్వీ డిగ్రీ , పీజీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ కాలేజియేట్ (గ్రూప్-ఏ) టోర్నమెంట్ శనివారం ముగిసింది. ఈ పోటీలలో వివిధ కాలేజీల నుండి అనేక జట్లు పాల్గొన్నాయి. వాలీబాల్ లో ఫైనల్ పోటీలో గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజీ జట్టు అత్యుత్తమ ఆటతీరుతో ఎస్.వి కళాశాల జట్టును ఓడించి మూడు పాయింట్ల తేడాతో విజేతగా నిలిచింది. ఎస్.వి కాలేజీ రన్నరప్‌గా నిలిచింది. బాల్ బాడ్మింటన్ లో వివేకానంద డిగ్రీ కళాశాల జట్టును ఓడించి గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజీ అనంతపురం విజేతగా నిలిచింది. చెస్ లో ఎస్కేయూ యూనివర్సిటీ ని ఓడించి గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజీ అనంతపురం విజేతగా నిలిచింది.అలాగే టేబుల్ టెన్నిస్ లో గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజీ అనంతపురం ను ఓడించి యస్ టి యస్ ఎన్ డిగ్రీ కళాశాల కదిరి విజేతగా నిలిచింది.అలాగే సాఫ్ట్ బాల్ లో గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజీ అనంతపురం ను ఓడించి యస్ యస్ బి యన్ విజేతగా నిలిచింది. విజేత జట్టుకు డా.బి.జెస్సీ సెక్రటరీ స్పోర్ట్స్ బోర్డు ఎస్కేయూ కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డిమరియు క్రీడ విభాగాధిపతులు శుభాకాంక్షలు తెలిపారు. ఆటగాళ్ళ ప్రదర్శించిన క్రీడాస్ఫూర్తి



మరియు క్రమశిక్షణకు ప్రశంసలు లభించాయి. ప్రధాన అతిథిగా హాజరైన విశ్వవిద్యాలయ క్రీడా విభాగాధికారి డా.బి.జెస్సీ, కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి విజేత మరియు రన్నరప్ జట్లకు ట్రోఫీలు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎ.శ్రీనాథ్.ఆర్గనైజింగ్ సెక్రటరీ యం.శ్రీనివాసులు నాయక్, అధ్యాపకులు, విశ్వ విద్యాలయ పరిధిలోని వివిధ డిగ్రీ కళాశాలల క్రీడాకారులు,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలనీలో ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలం కురుగుంట గ్రామపంచాయతీలోని ఇందిరమ్మ కాలనీలో ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజ్ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 2, ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలోని ప్రజలకు వైద్యులు, సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించి... అనారోగ్యాలతో బాధపడుతున్న వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కురుగుంట గ్రామపంచాయతీలో గత కొన్ని రోజులుగా ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, ఎస్సార్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని తెలుగు రైతు రాప్తాడు నియోజకవర్గం అధ్యక్షులు నారాయణస్వామి తెలిపారు.

## ఎప్పుడు దారి దొరికేనో..?

▸▸ మొదటి పేజీ తరువాయి

గడ్డి పెంపకం దారులు రహదారులను వదిలేసి మిగిలిన ప్లాట్లలో గడ్డి పెంపకాన్ని నిర్వహించుకున్న కొంతమేర తలాల యజమానుల నూతన నిర్మాణాలకు ఇబ్బందికరంగా ఉండే పరిస్థితి ఉండదు. అలా కాకుండా తమ స్వార్థం కోసం అక్కడ రహదారి సౌకర్యం లేకుండా చేయడం వల్ల అటు క్రయ విక్రయాలతో పాటు ఇంటి నిర్మాణాలు కూడా చేసుకోలేక తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి అక్కడ ఏర్పడుతుంది. తమ అత్యవసర నిమిత్తం విక్రయించుకుని తమ ఆర్థిక కష్టాల నుండి బయటపడాలనుకున్న ఎందరో యజమానులు అమ్ముకోలేక తీవ్ర నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారు. గడ్డి పెంపకం దారులు పశు రైతులే అయినప్పటికీ ఇతరుల ఇబ్బందులను కూడా అర్థం చేసుకొని తమ స్వలాభాన్ని వీడితే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**ఎప్పుడు తొలగిస్తారు... దారి ఎప్పుడు దొరికేనో :** ధర్మవరంలోని 649 సర్వేనెంబర్ అమాలి కాలనీ నందు దాదాపు 1000 మందికి పైగా పేదలకు అప్పటి ప్రభుత్వం పట్టాలించింది. అప్పట్లో ఊరికి దూరంగా స్థలం ఉండడం వల్ల ఎవరు నిర్మాణాలకి ముందుకు రాని పరిస్థితి ఉండేది. ప్రస్తుతం ఈ స్థలాలకు ఆనుకొని ఇప్పటికే ఇంటి నిర్మాణాలు భారీగా సాగాయి. అంతేకాకుండా ఈ స్థలాలకు కూడా ధరలు కూడా విపరీతంగా పెరిగాయి. దీంతో అటు నిర్మాణాలకు ఇటు అమ్ముకోవాలనుకున్న యజమానులకు అనువైన సమయం. స్థల యజమానులు ఇల్లు నిర్మించుకోవడానికి అని అక్కడికి వెళితే అక్కడంతా పచ్చని పశువుల గడ్డి దర్శనమిస్తోంది. ఇందులోను ఆ ప్లాట్ ల మధ్య ఉన్న రహదారులను సైతం ఆక్రమించేసి సాఫీగా గడ్డి సాగు చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న యజమానులు ఖంగుతినే పరిస్థితి ఏర్పడింది. ఎప్పుడు గడ్డి సాగు తొలగిస్తారో....ఎప్పుడు దారి దొరికేనో.... అంటూ ఆ ప్రాంత యజమానులు ఎదురుచూసే పరిస్థితి నెలకొంటోంది.

**నిలిచిపోయిన క్రయ విక్రయాలు :** భవిష్యత్తు అవసరాల దృష్ట్యా కొనుగోలు చేసిన స్థలాలు అవసరమైనప్పుడు అమ్ముకోవాలనుకొన్నావార్కి నిరాశ ఎదురవుతోంది. 649 సర్వే నంబర్ లోని పలు రహదారుల వెంబడి మురికి నీరు ప్రవేశిస్తుంది. దీంతో మురికి నీరు ప్రాంతం తో పాటు పక్కనే ఉన్న రహదారులను ఆక్రమించేసి అందులో కొందరు పాడి రైతులు గడ్డి పెంపకాన్ని చేపట్టారు. వారి స్వార్థం వల్ల అక్కడ రహదారులన్నీ మూసుకుపోయి నిర్మాణాలు సాగించాలన్న అవసర నిమిత్తం అమ్ముకోవాలని ఆ ప్రాంతాన్ని చూసిన కొనుగోలుదారులు అనాశక్తి చూపుతున్నందంతో ఆ ప్రాంతమంతా నిర్మాణస్యంగా మారిపోయింది.

**పట్టించుకోని అధికారులు :** రోడ్లను ఆక్రమించి సాగు చేస్తున్న విషయాన్ని పలువురు యజమానులు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన సరైన చర్యలు తీసుకోలేదన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ధర్మవరం మరింత అభివృద్ధి చెందడంలో భాగంగా కొన్ని ప్రాంతాలలో నా సమస్యలను పెంచడం ద్వారా అది సాధ్యం అవుతుందని పలువురు వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా హౌసింగ్ రుణాలు కూడా త్వరితగతిన మంజూరు చేయడం వల్ల అటు నిర్మాణాలతో పాటు భవన కార్మికులు కూడా పనులు కల్పించినట్లు అవుతుందని పలువురు బావిస్తున్నారు.

**పిల్లల చదువు కోసం స్థలం అమ్మాలంటే ఇబ్బందికరంగా ఉంది....**



**ఓ స్థల యజమాని నాగేంద్ర :** 649 సర్వే నెంబర్లు తమ భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ఓ ప్లాట్ ను కొనుగోలు చేశా . ప్రస్తుతం తమ పిల్లల చదువు కోసం అనుకోవాలని కొనుగోలుదారులను తీసుకెళ్తే అక్కడ పరిస్థితులు చూసి అవాక్కయ్యి. తన ప్లాట్ను ఆనుకుని ఉన్న రోడ్డునంత పొడవునా ఆక్రమించారు. ఇప్పుడు ఆస్థలం ఎలా అమ్ముకోలేక పిల్లల చదువుకు డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా.

**అధికారులు కలుగజేసుకుని రోడ్డు సౌకర్యాన్ని కల్పించాలి...**



**మధు సీపీఐ కార్యదర్శి :** తమ అవసర నిమిత్తం రోడ్లను ఆక్రమించి గడ్డి సాగు చేస్తున్న రైతులతో అధికారులు చర్చించి తగిన న్యాయం చేయాల్సిన అవసరం ఉంది. గడ్డి సాగు తొలగించడం ద్వారా అక్కడ నిర్మాణాలు సాగించడం ద్వారా ఆ స్థల యజమానులకు సొంత ఇంటి కల నెరవేర్చిన వారు అవుతారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర నాగదేవతల విగ్రహ ప్రతిష్ఠ



కనేకల్, మేజర్ న్యూస్ : కనేకల్ మండల పరిధిలోని హనుమాపురం గ్రామంలోని శివాలయం దేవాలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగదేవతల నూతన విగ్రహ ప్రతిష్ఠను నల్లబోతుల చిన్న వెంకటరమణప్ప కుమారులు భక్తి శ్రద్ధలతో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గంగాపూజ, గోపూజ, ప్రధాన కలశ స్థాపన వంటి పూజా కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం పంపనూరు అర్చకుల స్వామివార్లచే ప్రత్యేక పూజలు, పుణ్యాహవచనం, అభిషేకాలు నిర్వహించగా అనంతరం నాగదేవతల విగ్రహ ప్రతిష్ఠ గావించారు. తరువాత శాంతి హోమం, మహా పూర్ణాహుతి, అభిషేకం, అర్చన, అలంకరణ, మంగళహారతి తీర్థప్రసాదాలు వంటి కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు మధ్యాహ్నం అన్నసంతర్పణను ఏర్పాటు చేశారు, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర నాగదేవతల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నల్లబోతుల చిన్న వెంకటరమణప్ప కుమారుల వారి ఆధ్వర్యంలో నిర్వహించగా, గ్రామ పెద్దలు సర్పంచ్ జయరాం చౌదరి, అశోక్, మహేష్, శరభన్న గౌడ, వేలూరి మరియప్ప ప్రజలు పాల్గొన్నారు.

## కైరేవు గ్రామ విలేజ్ క్లినిక్ పరిసర ప్రాంతాల్లో మాత్రలు కాల్చివేత

సెట్టూరు, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం నియోజకవర్గం సెట్టూరు మండలం కైరేవు గ్రామ విలేజ్ క్లినిక్ పరిసర ప్రాంతాల్లో టాబ్లెట్స్ కాల్చి, పొలాల్లో పడి వేశారు. ఇది ఎవరైనా అనారోగ్యం ఉన్నవారికి, ఇస్తే ఎంత ఉపయోగకరంగా ఉండేవని, అలా ఇవ్వకుండా కాల్చివేయటం ఎవరి చేశారో అధికారులు తేల్చాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అయితే ఇవి కాలం చెల్లిన కూడా, కాలం చేసేంత వరకు



మెడిసిన్స్ ఎందుకు వృధా చేస్తున్నారని, కైరవ గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజలకు వైద్యం కోసం మాత్రలు ఇవ్వడంలో విలేజ్ హెల్త్ క్లినిక్ సిబ్బంది విఫలమవుతున్నారు. మెడిసిన్స్ ప్రజలకు ఇస్తే ఉపయోగకరంగా ఉండేదుకు ప్రభుత్వం ఇస్తుందని, అలా ప్రజలకు మాత్రలు ఇవ్వకుండా ఎక్స్పైరీ డేట్, అయిపోయేంతవరకు పెట్టుకుని ఇలా కాల్చివేస్తే, ఎవరికి ఉపయోగమంటూ కైరేవు గ్రామ ప్రజలు విలేజ్ క్లినిక్ సిబ్బందిని ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆలయాల పవిత్రతను కాపాడుతానంటే ప్రజలు విశ్వసించరు

## బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందునూరు నాగరాజు



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పట్టణంలో ప్రసిద్ధ వేంకటేశ్వర స్వామి ఆలయంలో అర్ధరాత్రి విగ్రహాలను తొలగించి అపవిత్రతకు పాల్పడిన వారిని ఆలయకమిటీ చేర్మెన్ గా నియమించిన మీరు ఆలయాల పవిత్రతను కాపాడుతానని మాయమాటలు చెబితే రాయదుర్గం ప్రజలు విశ్వసించరని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులనుద్దేశించి బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు అన్నారు. డి.హీరేహాళ్ మండలం మురడి ఆంజనేయ స్వామి దేవాలయ అర్చకుడిగా ఉంటూ మహిళా భక్తులను వశపరచుకుని రాసలీలలు సల్పిన పూజారి అనంతశయనను తిరిగి పూజారిగా నియమించాలని ఇచ్చిన లేఖ అంశంపై ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు శనివారం స్పందించిన తీరుపై బీఎస్పీ నాయకులు ఆదివారం కౌంటర్ ఇచ్చారు. పూజారి రాసలీలల గురించి నియోజకవర్గంలోని ప్రతి పౌరుడికి తెలుసు కదా, ఎమ్మెల్యేకు తెలియదా అంటూ ప్రశ్నించారు. తెలిసీ సిఫారసు లేఖ ఇచ్చి, అది బహిర్గతమైతే ప్రజలకు క్షమాపణ చెప్పాలింది పోయి, తనను సమర్థించుకుంటూ, సహాయం చేశాననడం శోచనీయమన్నారు. ఒకవేళ నియమించి ఉంటే ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అపవిత్రం చేసి, హిందూ సాంప్రదాయాన్ని మంటగలిపేవారు కాదా? అంటూ నిలదీశారు. లక్షలాది భక్తుల మనోభావాలకు ముడిపడిన సున్నిత అంశంపై లెటర్ అడిగినంత మాత్రానా, అలాంటి నీచుడికి లెటర్ ఎలా ఇస్తారన్నారు. మీరిచ్చిన లెటర్ వాస్తవం కదా? దాన్ని బహిర్గతం చేస్తే ... రాద్ధాంతం చేస్తున్నారని మాట్లాడడం సరికాదన్నారు. ఏదైతే ఏమి లెటర్ ఇవ్వడం తప్పే అన్నారు. వేంకటేశ్వర ఆలయ కమిటీ చైర్మెన్ నియామకంలో కూడా మీ నిజాయితీ ఏంటో ఇప్పటికే ప్రజలందరికీ తెలుసన్నారు. ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చేర్మెన్ నియామకం పై కూడా పునరాలోచించి, ఆలయాల పవిత్రతను కాపాడుతాం అని చెప్పిన మీ మాటకు కట్టుబడి ఉండాలని డిమాండ్ చేశారు. ఏదిఏమైనా మీరిచ్చిన లేఖ తప్పు అని గ్రహించినందుకు సంతోషదాయకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు కాసాని నాగరాజు తో పాటు బీఎస్పీ ముఖ్య నాయకులు అంకే కులాయప్ప, హరిప్రసాద్, వెంకటయ్య, నాగేంద్ర, నాగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధ మహిళకు నిత్య సురభి సహాయం..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం నగర శివారులో నివాసం వృద్ధ మహిళ రమణమ్మ ఇటీవల కింద పడడంతో ఎడమ చేయి విరిగింది. ఆర్థిక ఇబ్బందులను గమనించిన నిత్య సురభి చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్ నిర్మల మురళి 32 రకాల నిత్యవసర వస్తువులను అందించారు. ఈ కార్యక్రమానికి రఘునాథ్ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు చేయూతనిచ్చినట్లు నిర్మల మురళి తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సౌదామణి తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల వద్దనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

## - పంచాయతీ కార్యదర్శి హిదయతుల్లా



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం రుద్రంపేట పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ... వృద్ధులు, మంచానికి పరిమితమైన లబ్ధిదారులకు శనివారం ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేసినట్లు పంచాయతీ కార్యదర్శి యూ. హిదయతుల్లా తెలిపారు. ప్రభుత్వం, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు పింఛన్ల పంపిణీలో వృద్ధులు, వికలాంగులకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సచివాలయ ఉద్యోగులు ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# కనకదాసు జయంతి వేడుకలు విజయవంతం చేద్దాం



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆత్మీయ సహకారంతో రాబోయే నవంబర్ 8న (శనివారం) కురుబ కుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ భక్త కనకదాసు విగ్రహ ప్రతిష్ట మహోత్సవం మరియు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడనున్నాయి. ఈ మహోత్సవానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, మంత్రులు శ్రీమతి సవితమ్మ, శ్రీ బీకే పార్థసారథి, మరియు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు. ఈ శుభ సందర్భంగా కళ్యాణదుర్గం కురుబ సంఘం నాయకులు మరియు కురుబ సంఘం ఉద్యోగస్తుల ఆధ్వర్యంలో ఆదివారం కంబదూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో కురుబ బాంధవుల ప్రతి ఇంటికి వెళ్లి ప్రత్యేక ఆహ్వాన పత్రాలు అందజేయడం జరిగింది. గ్రామ ప్రజలు మరియు కురుబ బాంధవులు అందరూ ఆనందంగా ఆహ్వానం స్వీకరించి, రాబోయే భక్త కనకదాసు జయంతి మరియు విగ్రహ ప్రతిష్టా కార్యక్రమానికి తప్పక హాజరవుతామని హామీ ఇచ్చారు. కనకదాసు విగ్రహ ప్రతిష్టా మహోత్సవం కురుబ సమాజం ఐక్యత, గౌరవం, మరియు ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలవాలని కురుబ సంఘం నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాలూకా అధ్యక్షులు కామాక్కపల్లి నాగరాజు, కురుబ మాజీ కార్పొరేషన్ డైరెక్ట్ డీకే రామాంజి, టీడీపీ మండలపార్టీ అధ్యక్షులు జీకే శివన్న, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రమోహన్, కంబదూర్, కురుబ సంఘము అధ్యక్షులు కె రామకృష్ణ, కళ్యాణదుర్గం అధ్యక్షులు గోళ్ళ రాము, టీడీపీ యువనాయకులు గంగాధర్, తాలూకా కురుబ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సుధాకర్, గౌరవ అధ్యక్షులు ఈశ్వరప్ప, ఉపాధ్యక్షులు సురేష్ బాబు, సీనియర్ నాయకులు మల్లికార్జున, అక్కులప్ప, సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

# బెలుగుప్పలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని వైసిపి నాయకులు శ్రీనివాస్ ఇంట్లో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమం వైఎస్ఆర్సిపి నాయకులు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ జరిగితే పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం అవుతుందని, ఫీజులు భరించలేనంతగా పెరుగుతాయని, ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందుబాటులో ఉండదని, పేదలకు, మధ్యతరగతి ప్రజలకు ఉచిత సూపర్ స్పెషాలిటీ సేవలు దూరం అవుతాయని, లక్షల కోట్లు విలువ చేసే ప్రజల ఆస్తులు ప్రైవేటు పరం అవుతాయి అన్నారు, ప్రజా నిధులతో నిర్మించిన సంస్థలను ప్రైవేటు సంస్థలకు అప్పగించడం, రాజ్యాంగం పౌరులకు ఇచ్చిన ప్రాథమిక హక్కు పై జరుగుతున్న దాడిగా భావిస్తున్నామన్నారు. వైఎస్ఆర్సిపి డిమాండ్లు కొత్తగా నిర్మిస్తున్న ప్రభుత్వం మెడికల్ కాలేజీ ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వకూడదని, పూర్తిగా ప్రభుత్వం ఆధీనంలోనే నడవాలని, ప్రజా నిధులతో నిర్మించ భవనాల, ఆసుపత్రులు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో కొనసాగాలని, ప్రజా ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ స్టేట్ సంయుక్త కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు శివలింగప్ప, కన్వీనర్ మచ్చుప్ప, మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి, బిసి సెల్ జనరల్ సెక్రెటరీ కరుణాకర, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు పురుషోత్తం రాజు, నాయకులు పాతన్న, పూల ప్రసాద్, బాబు రెడ్డి, చెక్కే తిప్పేస్వామి, గురుమూర్తి, పాలతిప్పేస్వామి, మాలతిప్పేస్వామి, నరసింహారెడ్డి, పాతన్న, భీమన్న, బసవరాజు, పాతన్న తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర అధికార పండుగను ఘనంగా నిర్వహిద్దాం - ఎమ్మెల్యే అమిలినేని

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలో భక్త కనకదాసు విగ్రహ ప్రతిష్టకు ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాబోతున్నందున ప్రతి ఒక్కరిని కలసి ఆహ్వానించాలని, భారీ ఎత్తున ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తెలిపారు. కురుబలకు ప్రాధాన్యత ఇస్తూ భక్త కనకదాసు సర్కిల్ ను ఏర్పాటు చేసినందుకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుకి ఉపాధ్యాయ సంఘాలు కురుబ సంఘం నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# లోకేష్ సమావేశంకోసం త్వరగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి - ఎమ్మెల్యే అమిలినేని



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రజావేదికలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుతో భేటీ అయిన నారా లోకేష్ సమావేశం కోఆర్డినేటర్స్ కార్యక్రమం ఎక్కడి నుంచి ప్రారంభం అవుతుంది, సభా వేదిక ఇతర కార్యక్రమాల గురించి కూలంకషంగా చర్చించారు. నారా లోకేష్ సమావేశ సమయంలో కార్యకర్తలకు, అభిమానులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.



# గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

## - 16 గంజాయి ప్యాకెట్లు స్వాధీనం

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** గంజాయి అమ్ముతున్న వ్యక్తిని రూరల్ పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. పోలీసులు వివరాల మేరకు గన్నేవారి పల్లి కాలనీకి చెందిన ఓ వ్యక్తి అక్రమంగా గంజాయిని దిగుమతి చేసుకొని,నాలుగు గ్రాములుగా ప్యాకెట్లుగా విభజించి విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందుకున్నారు. కడప రోడ్డు సమీపంలోని ఐశ్వర్య విల్లాస్ క్రాస్ వద్ద గంజాయి విక్రయాలు జరుగుతుండగా సీఐ శివగంగాధర్ రెడ్డి తన సిబ్బంది, స్పెషల్ టీం తో కలిసి వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి 16 గంజాయి ప్యాకెట్స్ ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

# పగులుతున్న పాపాల పుట్ట..

▸▸ మొదటి పేజీ తరువాయి




రూ.60 వేలు మాత్రమే ముట్టజెప్పి దాదాపు ఆరు లక్షల వరకు ఎగనామం పెట్టినట్లు బాధితుడు వాపోతున్నాడు. అయితే ఆ బాధితుని ప్రత్యక్ష ఆధారాలతో నేటి దినపత్రిక సూర్య మరో కథనం ద్వారా పాఠకుల ముందుకు తీసుకురాబోతోంది. ఇదిలా ఉండగా పత్రికలనే కాకుండా తన కుటుంబంతో సహా బాధిత కార్మికుడు తనకు జరిగిన ఆరు లక్షల మోసంపై ప్రజా, కార్మిక సంఘాలను సంప్రదించి, ఆందోళన చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అమిలినేని

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీలోని దొడగట్ట గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు నల్లబోతుల రామదాసు ఆహ్వానం మేరకు పట్టణంలోని శ్రీనివాస కళ్యాణమంటపంలో జరిగిన వారి కుమారుడు దిలీప్ కుమార్ వెడ్స్ శిరీషల వివాహ వేడుకకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు, టీడీపీ నాయకులతో కలిసి మహిళా క్రికెట్ ఫైనల్ మ్యాచ్ వీక్షించిన ఎమ్మెల్యే అమిలినేని



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** ఎంతో ఉత్కంట భరితమైన ప్రపంచ మహిళా క్రికెట్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా ఎమ్మెల్యే కార్యాలయం ప్రజావేదికలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పట్టణ ప్రజలు, మహిళలు, కూటమి మహిళా నాయకులు, టీడీపీ నాయకులతో కలసి ఇండియా వర్షస్ సౌత్ ఆఫ్రికా మధ్య జరుగుతున్న ఫైనల్ మ్యాచ్ ను వీక్షించారు.

# ఇన్‌స్టాగ్రామ్ మాయలో బాలికల బంగారు భవిష్యత్తు



“హాయ్.. భాయ్ తో మొదలైన చాటింగ్ ప్రేమగా మారింది!”

“అతి స్వేచ్ఛతో పిల్లల చేతిలో మొబైల్, తల్లిదండ్రుల చేతిలో బాధ!”

- “ఇంస్టాగ్రామ్ మాయలో బంగారు భవిష్యత్తు”
హాయ్ భాయ్ అంటూ మొదలై చాటింగ్ సాగింది...
ఫాలోవర్స్ కోసం పోటీగా ఫోటోలు మారింది..!
రీల్స్‌లో నవ్వులు, స్క్రీన్‌లో మెరుపులు...
- మనసులో మాత్రం మాయమయిన కలల విరుపులు..!
మా బంగారు పాపా అని గర్వంగా చెప్పిన తల్లిదండ్రులు,
ఇప్పుడు కన్నీటిలో మునిగిన మౌన వీరులు..!
ఫోన్ ఇచ్చిన ప్రేమ, ఇప్పుడు శాపమై మారింది,
ఇంస్టాగ్రామ్ లో “లైక్” కోసం జీవితం పాడైంది..!

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.**

- రాత్రి నిద్రలేని చాటింగ్...
పగలు పాఠశాల లేని లైటింగ్...
క్లాసు పుస్తకం మూతపడింది,
మొబైల్ స్క్రీన్ జీవితమై మారింది..!
- తల్లిదండ్రుల హృదయం రగిలి,
వైద్యుల మాటల్లో బాధ వెల్లివిరిసింది...
“మొబైల్ వాడకం అవసరం కానీ, నియంత్రణ తప్పనిసరి!”
అని ప్రతి మనసుకు మేలుకొలుపు ఇచ్చింది..!
- బాల్యపు పూలు మళ్లీ పూసే రోజు రాకపోతే,
మనం తల్లిదండ్రులుగా విఫలమైపోతాం కదా?
మన పిల్లల భవిష్యత్తు మన చేతిలోనే ఉంది,
మొబైల్ మాయలో కాకుండా ,మానవతా మార్గంలో నడిపిద్దాం!
- అమ్మాయిల తల్లిదండ్రులు జాగ్రత్త..!
ఇంస్టాగ్రామ్ రీల్స్ లో రాగి వెలుగు, వెతుకుతూ, బంగారు భవిష్యత్తు కోల్పోతున్న చిన్నారులు..!

అనంతపురం నగరంలో వేగంగా విస్తరిస్తున్న సోషల్ మీడియా వ్యామోహం ఇప్పుడు బాలికల జీవితాల్లో భయానక మలుపు తిరుగుతోంది. “హాయ్”, “భాయ్” అంటూ మొదలయ్యే పరిచయాలు “ప్రేమ”, “వంచన”, “మోసం”ల దారిలో నడుస్తున్నాయి. తల్లిదండ్రులు గర్వంగా “మా పిల్లలు చాలా ఫాస్ట్... ఇంస్టాగ్రామ్ లో వేలాది ఫాలోవర్స్ ఉన్నారు” అని చెప్పే స్థాయి నుంచి, “మా అమ్మాయి మారిపోయింది, ఫోన్ మాయలో పడిపోయింది” అంటూ కన్నీరు పెట్టుకునే స్థాయికి చేరుకున్నారు.

ఇంస్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి ప్లాట్‌ఫారమ్స్ ఇప్పుడు కేవలం సరదా కాదు ,సమాజానికి సవాలుగా మారాయి. వైద్యులు, కౌన్సిలర్లు చెబు తున్న మాట ఒక్కటే , “మొబైల్ లాభం కన్నా నష్టం ఎక్కువ”. అయితే తల్లిదండ్రులు ఆ సలహాలను పట్టించుకోకపోవడంతో పరిస్థితి అదుపు తప్పుతోంది.

అనంతపురం జిల్లా వ్యాప్తంగా, సుమారు 100 కేసులు నెలకు ,ప్రేమలో మోసపోతున్న మైనర్ బాలికలు. అనంతపురం,జిల్లా సమాచారం ప్రకారం, నెలకు సగటున 100కి పైగా మైనర్ బాలికలు ప్రేమ పేరుతో మోసపడి పోలీస్ స్టేషన్లకు వస్తున్నారు.

చిన్న వయసులో స్నేహం పేరుతో మొదలైన సంబంధాలు తీరని బాధలుగా మారుతున్నాయి.

ఇంస్టాగ్రామ్ రీల్స్, లైక్స్, ఫాలోవర్స్ మోజు పిల్లల్ని వాస్తవం నుండి దూరం తీసుకెళ్తోంది.

### !!అతి స్వేచ్ఛ అతి ప్రమాదం!!

తల్లిదండ్రులు ప్రేమతో పిల్లలకు ఇచ్చిన మొబైల్, ఇప్పుడు ప్రమాదంగా మారుతోంది.

“స్వేచ్ఛ ఇవ్వడం తప్పు కాదు, కానీ నియంత్రణ అవసరం” అని నిపుణులు చెబుతున్నారు.

పిల్లల వయసుకు మించి ఫోన్, సోషల్ మీడియా వాడకం వారిని మానసికంగా, సామాజికంగా దెబ్బతీస్తోంది.

### “మొబైల్ మాయలో బాల్యం బలి”

సాంకేతికత మనకు ఇచ్చిన వరం , మనం దానిని ఎలా వాడతామనే దానిపైనే దాని విలువ ఆధారపడి ఉంటుంది. సోషల్ మీడియా వేదికలు పిల్లలకు వినోదం కంటే ప్రమాదంగా మారుతున్నాయి. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన, ఫోన్ వాడకం, స్నేహ వర్గాలపై క్రమంగా దృష్టి పెట్టడం తప్పనిసరి. విద్యా సంస్థలు కూడా సోషల్ మీడియా అవగాహన తరగతులు నిర్వహించి, విద్యార్థుల్లో భద్రతా చైతన్యం కల్పించాలి. పిల్లల బంగారు భవిష్యత్తు కేవలం మార్కుల మీద కాదు ,మొబైల్ మీద కూడా ఆధారపడి ఉందని గుర్తించాల్సిన సమయం ఇది.

అనంతపురం జిల్లాలో సుమారు నెలకు 100కి పైగా మైనర్ బాలికలు ప్రేమ మోసాలకు బలైపోతున్నారు.


### వైద్యుల హెచ్చరిక!!

మొబైల్ వాడకం వల్ల మానసిక ప్రభావాలు తీవ్రంగా పెరుగుతున్నాయి.

తల్లిదండ్రులు పిల్లల ఫోన్ యూజ్ పై పర్యవేక్షణ తప్పనిసరి. పాఠశాలల్లో సోషల్ మీడియా అవగాహన కార్యక్రమాలు అవసరం.

# మురికి కూపం.. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి





### పర్యవేక్షించని అధికారులు

### ఎక్కడి చెత్త అక్కడే.....

### మామూళ్ల మత్తుతో నోరు మెదపని అధికారులు

### భారీ మొత్తంలో దండుకున్నారని విమర్శలు

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మురికి కూపంగా మారింది. ఎక్కడి చెత్త అక్కడే ఉన్న కనీసం పర్యవేక్షించని అధికారులు నోరు కూడా మెదపకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇందులో ప్రధానంగా వారికి భారీ మొత్తంలో మామూళ్లను ముట్టజెప్పినట్లుగా అందుకోసమే వారు ఆసుపత్రి వ్యవహారాలలో కనీసం తమ బాధ్యతలను ఇంగిత జ్ఞానాన్ని కూడా మరిచిపోయి కేవలం నూతన కాంట్రాక్టర్ గంగిరెద్దును ఆడించినట్లుగా ఇక్కడి అధికారులను ఆడిస్తున్నారని వారు చెప్పినట్లు వీరు తల ఊపడం తప్ప చేసేదేమీ లేదంటూ విమర్శిస్తున్నారు. వారు అందించే మామూళ్ల మత్తుతో వీరు కనీసం తమ కార్యాలయాన్ని కూడా వదలని దౌర్భాగ్యం కొనసాగుతోంది. ఏకంగా కార్మికుల పట్ల అనుచితంగా ప్రవర్తించిన కార్మికులపై దాడులు చేసిన వీరు కళ్ళు మూసుకుని వ్యవహరిస్తున్న వ్యవహారంపై అనేక విమర్శలు వెలువెత్తుతున్నాయి.

కేవలం తమ అత్యాధునికమైన కార్యాలయాలను ఏర్పాటు చేసుకుని అందులో సేద తీరుతూ కార్మికుల బాధలను ఏమాత్రం పట్టించుకోవడం లేదంటూ విమర్శిస్తున్నారు. ఏకంగా నూతన కాంట్రాక్టర్ అందించిన మత్తుతో అతనికి పూర్తిస్థాయిలో సహకరిస్తున్నారని తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం ఇటీవల సదరు కాంట్రాక్టర్ భారీ మొత్తంలో వారికి నగదును ముట్ట చెప్పారని విమర్శిస్తున్నారు. ఆసుపత్రిలో వ్యవహారమంతా నగదు లావాదేవీలతోనే కొనసాగుతోందని మామూలు ముట్ట చెపితే తమ నోటికి తాళం కాదు ఏకంగా నోటిలో ఫెవికాల్ వేసుకొని మూసుకుని కూర్చుంటారని విమర్శిస్తున్నారు. వీరికి వత్తాసు పలుకుతూ ఇష్టానుసారమైన వ్యవహారంతో ఎక్కడి చెత్త అక్కడ నిలబడిపోయిన వీరికి ఇంగిత జ్ఞానం పూర్తిగా మరిచిపోయారంటూ విమర్శిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని పీడియాట్రిక్ విభాగంలో శనివారం మురికి నీరు పారుతున్న అది అధికారుల అవినీతి నీతి ధారా అని విమర్శిస్తున్నారు. ఆసుపత్రి మురి కి కోపం అయినా తమకు పర్వాలేదు తమ మామూలు తమకు చేరితే చాలంటూ వారు వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అంటేనే గబ్బు గబ్బు వాసన అంటూ తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం తగిన చొరవ చూపాలని కోరుతున్నారు.




# నగరపాలక సంస్థలో నకి‘లీలలు’

### మెప్మాలో ఫేక్ సర్టిఫికెట్ల మాయాజాలం...

### ఇచ్చిందెవ్వరూ.. పొందిందెవ్వరూ.. అసలు గుట్టు ఎవరికెరుక..

**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్**

అనంతపురం నగరపాలక సంస్థలో సర్టిఫికెట్ల వ్యవహారం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఉద్యోగం పొందే ముందు విద్యార్హతలకు సంబంధించి సర్టిఫికెట్ల సమర్పణ విషయంలో జాప్యం చేస్తూ సర్టిఫికెట్లు ఇవ్వకుండా విధులు వెలగబెడుతున్నవారు లేకపోలేదు. ఇప్పుడు ఆ జాడ్యం అనంతపురం నగరపాలక సంస్థ అనుబంధంగా ఉన్న మెప్మా కు కూడా పాకింది. అసలు విషయానికి వస్తే.. అనంతపురం నగర పాలక అనుబంధ సంస్థ మెప్మా లో ఉద్యోగిగా చేరాలంటే స్వయం సహాయక సంఘ మహిళా సభ్యురాలై ఉండాలి. అంతేకాకుండా నిరుపేద కుటుంబానికి చెంది, అదే స్లమ్ లేదా పట్టణ వాసి అయి ఉండాలి. 18ఏళ్ల నుంచి 40ఏళ్ల వయస్సు కలిగి చురుగ్గా ఉండాలి. సంఘాలలో మూడు నుంచి ఐదేళ్లు పనిచేసిన అనుభవం ఉండాలి. వీరు సంఘంలోని పేద కుటుంబాల కోసం పనిచేయగలిగి, సభ్యుల ఆర్థికాభివృద్ధికి సమావేశాలు నిర్వహించి శిక్షణ ఇవ్వాల్సి ఉంది. సమర్థవంతగా ఉంటూ.. ఆదర్శవంతమైన సభ్యురాలిగా ఉంటేనే ఉద్యోగానికి ఎంపిక చేసే అవకాశం ఉంది. ప్రత్యేకించి నిజాయితీ, సహనం, నిబద్ధత, సేవాతత్వం ఉండాలి. కానీ ఇక్కడ ఫేక్ అనుభవం సర్టిఫికెట్లు తో ఉద్యోగాలు చేస్తున్నారు. అసలు ఆ సర్టిఫికెట్లు ఇచ్చిందెవ్వరూ..? తీసుకుందెవ్వరూ..? లోగుట్టు పెరుమాళ్ళకెరక శీర్షికన మరో కథనం.



## రోడ్డుపై గుంతలను పూడ్చిన పంచాయతీ కార్యదర్శి రెడ్డి భాస్కర్

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : నంబులపూలకుంట మండల పరిధిలోని ధనియానిచెరువు గ్రామంలో ఆదివారం కదిరి–రాయచోటి ప్రధాన రహదారి గుం తల మయంగా మారింది. రహదారిపై గుంతలు ఉండడంతో ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా పంచాయతీ కార్యదర్శి రెడ్డి భాస్కర్ తన సొంత నిధులతో జెసిబి ని ఏర్పాటు చేసి మట్టితోలించి గుంతలను పూడ్చారు. ప్రమాదాలు జరగకుండా గుంతలు పూడ్చిన పంచాయతీ కార్యదర్శి రెడ్డి భాస్కర్ ను పలువురు అభినందనలు తెలిపారు.

## అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా చినగాని నరసింహ యాదవ్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా మండల పరిధిలోని మద్దన్నగారిపల్లికి చెందిన చిన్నగాని నరసింహయాదవ్ నియమితులయ్యారు.



ఈ మేరకు జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వెంగళరావు యాదవ్, జాతీయ కార్యదర్శి పూజారి రాజశేఖర్ యాదవ్ ఉత్తర్వులు జారీ చేశారు. మండల పరిధిలోని మార్మూల గ్రామమైన మద్దన్న గారిపల్లికి చెందిన చినగాని నరసింహ యాదవ్ గత 30 సంవత్సరాలుగా అఖిల భారతీయ యాదవ మహాసభ అభివృద్ధికి పటిష్టతకు సంఘం కార్యకలాపాల నిర్వహణ, యాదవ సామాజిక వర్గ సమగ్ర అభివృద్ధి, పేద కుటుంబాలకు పలు సేవలం దిస్తూ అలాగే ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ ద్వారా మారుమూల గ్రామాలలో వెనుకబడిన వర్గాల సమగ్ర అభివృద్ధికి పలు సేవలు అందించారు. మహాసభ పెద్దల నమ్మకం, ఆశీర్వాదాలతో లభించిన పదవికి వన్నెతెచ్చేలా, యాదవ్ సామాజిక అభివృద్ధికి, నిరుపేదల అభివృద్ధికి మరిన్ని సేవలు అందించి పదవికి న్యాయం చేస్తానని, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలుపుకునేలా అందరి సహకారంతో కృషి చేస్తానని ఈ సందర్భంగా చినగాని నరసింహ యాదవ్ తెలిపారు. రాష్ట్ర కార్యదర్శిగా పదవీ బాధ్యతలు స్వీకరిం చిన నరసింహ యాదవ్ ను పలు వురు అభినందిం చారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయి చేరుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కార్తీక క్షీరాబ్దిద్వాదశి సందర్భంగా తులసీ దామోదర స్వామి కళ్యాణం

**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 02:** పవిత్ర చాతుర్మాస సందర్భంగా సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డా.విజయసాయి కుమార్ 18వ చాతుర్మాస దీక్షలో భాగంగా చతుర్మాసం లోని 8 ద్వాదశి లలో 8 విశేష కళ్యాణాలను నిర్వహించదలచారు. అందులో భాగంగా లికార్తీక మాసం క్షీరాబ్ది ద్వాదశి నాడు ఈ దినం శ్రీ తులసీ దామోదర స్వామి వారి కళ్యాణాన్ని తపోవనం లోని శివశక్తి సాయి దేవాలయం లో నేత్రపర్వంగా నిర్వహించారు. ఉదయం శ్రీ దామోదర స్వామి వారి సుప్రభాత సేవ తో ప్రారంభమై అనంతరం అభిషేకం,విశ్వక్షేన ఆరాధన లి తులసీదామోదర స్వామి వారి కళ్యాణాన్ని దేవరకొండ బాలాజీ శర్మ స్వామి పర్యవేక్షణలో సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్ నిర్వహించారు. అనంతరం ప్రసాద వినియోగం, ప్రభుత్వ ఆసుపత్రి, వివిధ ప్రాంతాలలో నారాయణ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దేవాలయ ధర్మకర్త శ్రీరాములు,దేవేంద్ర, రాఘవేంద్ర, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. చాతుర్మాస మాసంలో ఎనిమిది ద్వాదశలో జరిగే విశేష కళ్యాణంలకు శ్రీమతి వై రుక్మిణి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ విజయ సాయికుమార్ మాతృమూర్తి ఒక్కరే ఆర్థిక సహాయం అందిస్తున్నారు.



# మైనార్టీ ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యం...

### ఆల్ మేవా సంఘం





**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 2:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న మైనార్టీ ఉద్యోగుల సంక్షేమమే ప్రధాన లక్ష్యమని ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆల్ మేవా ) ప్రతినిధులు తెలిపారు. ఆదివారం ఉదయం కర్నూలు ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఆల్ రాష్ట్రస్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ ఇంజనీర్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర నలుమూలల నుండి ఆయా జిల్లాల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఆల్ మేవా సంఘం ఏర్పడి 25 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భముగా వార్షికోత్సవం నిర్వహించారు. ఈ నేపథ్యంలో వివిధ జిల్లాలలో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ప్రధాన భూమిక వహించిన సంఘాల ప్రతినిధులకు ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రతినిధులు ఫారుక్ అహ్మద్ ఫక్రుద్దీన్ జిలాన్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ మైనార్టీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతోపాటు సమాజంలోని మైనార్టీలలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వపరంగా అవగాహన కల్పించడం ఆల్మేవ ఉద్దేశమని తెలిపారు. ప్రధానంగా అనంతపురం జిల్లా అధ్యక్షులు షేక్ షా వలి మాట్లాడుతూ అర్హులైన మైనార్టీ ఉద్యోగులందరికీ ప్రభుత్వ నిబంధనల మేరకు పారదర్శకంగా అవకాశాలు కల్పించాలని, ఉద్యోగ అవకాశాలలో బీసీఈ క్యాటగిరి ద్వారా నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించాలని, ఉర్దూ అకాడమీ మైనార్టీ కార్పొరేషన్లలో పనిచేస్తున్న ఉద్యోగుల సీనియార్టీని గుర్తించి వారికి శాశ్వత ప్రతిపాదికన ఉద్యోగస్తులుగా నియమించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆల్మేవ సంఘానికి గుర్తింపు కల్పించాలని సమావేశంలో తీర్మానించారు. అలాగే సంఘం కార్యాలయ నిర్మాణానికి అమరావతిలో 500 గజాల స్థలాన్ని ప్రభుత్వం ద్వారా కేటాయించాలని, ప్రధానమంత్రి 15 సూత్రాల పథకాన్ని అన్ని జిల్లాలలో అమలు చేయాలని, ముస్లిం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మైనార్టీ స్టడీ సర్కిల్ లేని జిల్లాలలో ఏర్పాటు చేయాలని, మైనార్టీ విద్యార్థుల కోసం ఒకేషనల్ కోర్స్ నాక్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ఉర్దూ భాష కొరకు కృషి చేయాలని, మైనార్టీ సమాజం అభివృద్ధికి అర్హులకు మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేసే విషయంలో ప్రత్యేకంగా మైనార్టీ నిధులను అధికంగా కేటాయించాలని, రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో సంఘం బలోపేతానికి సభ్యత్వ నమోదును విస్తృతంగా చేపట్టాలని సమావేశంలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆల్ మేవా సంఘం అధ్యక్షులు ఇమ్రాన్, ప్రధాన కార్యదర్శి అంజాద్, అసోసియేట్ ప్రెసిడెంట్లు ఫక్రుద్దీన్ ,యూనిస్, కర్నూలు జిల్లా కార్యదర్శి రియాజ్ అహ్మద్ ఆయా జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన శిక్షణ పొందుతున్న జడ్జిలు

**లేపాక్షి మేజర్ న్యూస్:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి ఆలయాన్ని దేశ వ్యాప్తంగా శిక్షణ పొందుతున్న 40 మంది న్యాయమూర్తులు ఆదివారం సాయంత్రం లేపాక్షి ఆలయాన్ని సందర్శించారు ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ రమానందన్ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు ఆ తర్వాత గైడ్ లేపాక్షి విశిష్టతను తెలియజేశారు వేలాడే స్తంభం , విరూపన్నరక్త చాయలు, అర్ధాంతంగా ఆగిన కళ్యాణమండపం, సీతాదేవి పాదం తదితర వాటిని చూసి న్యాయమూర్తులు తన్మయత్వం చెందారు ఆ తర్వాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు దుర్గాదేవి, వీరభద్ర స్వాముల



వారికి పూజల నిర్వహించి వారికి తీర్థప్రసాదాలు అందించారు, ఆలయ మర్యాదలతో వారికి చైర్మన్ రమానందన్ సన్మానించడం జరిగింది వీరితోపాటు లేపాక్షి రెవెన్యూ సిబ్బంది అర్చకులు పాల్గొనడం జరిగింది.

## ఉచిత అన్నదాన కార్యక్రమానికి దాతలు చేయూతనందించాలి

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్:** నంబులపూలకుంట మండల పరిధిలోని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం పొందిన తిమ్మ మ్మమర్రిమాను వద్ద ఉన్న తిమ్మమాంబ ఆలయం లో ఉచిత అన్నదాన కార్యక్రమానికి దాతలు ముందుకు రావాలని తిమ్మమ్మ మర్రిమాను గైడ్ మనోహర్ తెలిపారు. మండలం లోని విద్యావంతులు, పారిశ్రామికవేత్తలు, యువపారిశ్రామికవేత్తలు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా గైడ్ మాట్లాడుతూ తిమ్మమ్మను దర్శించుకో వడానికి సుదూర ప్రాంతాల నుండి భక్తులు ఇక్కడికి వస్తుంటారని అలాంటి వారికి ఉచిత అన్నదానం చేస్తే వారి ఆకలి తీర్చిన వారమవు తామని గైడ్ మనో హర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, నారాయణ స్వామి, వెంకటనారాయణ, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నల్లమాడ జెడ్ పిహెచ్ఎస్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

❖ విద్యతోనే సామాజిక, ఆర్థిక అభివృద్ధి

❖ ఉపాధ్యాయులు వెల్లడి



**నల్లమాడ (సత్యసాయి జిల్లా):** విద్య తోనే సామాజిక, ఆర్థిక అభివృద్ధి సాధ్యమని పూర్వపు ఉపాధ్యాలు సుభాహాన్, అం జాద్ భాష, నల్లమాడ జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాద్యాలు భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణం 1989–1993 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ప్రధానోపాద్యాలు భాస్కర్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా జరిగింది ఈసందర్బ గా పూర్వ విద్యార్థుల ను ఉద్దేశించి ఉపాధ్యాయులు సుభా సుభహాన్, అమ్జాద్ భాష, దేవవరం మాట్లాడుతూ విద్యార్థులు భావి జీవితాలు బాగుండాలని ఉద్దేశంతో మీ పట్ల కఠినంగా వ్యవహరించిన మీరంతా ఉన్నత స్థితికి చేరుకోవాలని ప్రధాన ఉద్దేశంతోనే కొంత మీపట్ల కఠినంగా వ్యవహరించి ఉంటామని వారు అన్నారు ఈరోజు మీ అందరిని ఇలా చూసినందుకు ఎంతో సంతోషంగా ఉందని కొంతమంది ఉన్నత స్థితికి చేరుకున్నారు మరి కొంతమంది మేము నేర్పిన క్రమశిక్షణ అలవర్చుకొని మీ పిల్లలను ఉన్నత స్థితికి తీసుకెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నారు అందుకు మీ అందరికీ కూడా పేరుపేరునా ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు. 32 32 ఏళ్ల తర్వాత మీరంతా మీ పాఠశాలను గుర్తుంచుకొని మీ ఉపాధ్యాయులను గౌరవించుకునే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు అందుకు మమ్మల్ని ఆహ్వానించినందుకు ఇందుకు ప్రతి ఒక్కరిని కూడా అభినందిస్తున్నట్లు వారు తెలిపారు అనంతరం నల్లగొండ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు తమకు విద్యను అందించిన పాఠశాలను మరవకుండా ఇలా కలుసుకొని మీ పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతావని తెలపడం మరింత సంతోషాన్ని ఇచ్చిందన్నారు ప్రధానంగా పాఠశాల ఓపెన్ ఆడిటోరియం నిర్మాణానికి 1989 నుంచి 1993 విద్యను అభ్యసించిన మీరంతా కలిసి ఓపెనర్ ఆడిటోరియం నిర్మాణానికి కృషి చేస్తామని మేము అడగకుండానే ముందుకు వచ్చినందుకు మీ పాఠశాల మీ పాఠశాల పట్ల మీకున్న అవినాభా సంబంధమా సంబంధం గుర్తు చేస్తుందన్నారు భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు పూర్వ విద్యార్థులు చేపట్టి పాఠశాల అభివృద్ధితోపాటు విద్యార్థులకు, ప్రస్తుత విద్యార్థులకు మీ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 1989–1993బ్యాచ్ విద్యార్థులు పాఠశాల అవరణములో మాజీ రాష్ట్ర పతి డాక్టర్ సర్వే పల్లి రాధా కృష్ణ విగ్రహం పూర్వపు వ్యాయామ ఉపాధ్యాలు వి. నాగభూషణ ము జ్ఞాపకార్థం విగ్రహం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కార్యక్రమం అనంతరం పూర్వ విద్యార్థుల తమ జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రములో 100 పై బడి పూర్వ విద్యార్థుల పాల్గొని కార్యక్రనాన్ని విజయవంతం చేశారు.

# విద్య, వైద్యమే ఈ ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యత

**- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా పరిటాల శ్రీరామ్**



**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని ఈ ప్రభుత్వానికి విద్య, వైద్యమే మొదటి ప్రధాన్యత అని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరంలోని టీడీపీ కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ధర్మవరం మండలం దర్శినమలకు చెందిన అంజనాబాయికి 70వేలు, ముదిగుబ్బ మండలం రాఘవంపల్లికి చెందిన వినయ్ కు 19వేల రూపాయల చెక్కులను అందజేశారు. లబ్ధిదారులు ప్రభుత్వానికి, శ్రీరామ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ వైద్యం విషయంలో ఈ ప్రభుత్వం ఎక్కడా రాజీ పడటం లేదన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలకు ఎక్కడా ఆటంకం కల్గకుండా ప్రభుత్వం చూస్తోందన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలు అందని వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నట్టు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అడిగిన వెంటనే సాయం చేస్తున్నారని శ్రీరామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మహేష్ చౌదరి, విజయసారథి తదితరులు పేర్కొన్నారు.

# సేవే ధ్యేయంగా సత్యకుమార్ యాదవ్ చర్య

**- గంటల వ్యవధిలోనే సమస్య పరిష్కారం**
**మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పందనతో**
**కస్తూరిబా బాలికల పాఠశాలలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు.**



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** ధర్మవరం నియోజకవర్గంలోని బత్తలపల్లి మండలం సంజీవపురం గ్రామంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో శనివారం పేరెంట్స్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న తల్లిదండ్రులు పాఠశాలలో తాగునీటి సమస్యను ప్రస్తావిస్తూ, అక్కడ ఉన్న ఆర్వో ప్లాంట్ పనిచేయడం లేదని, దీని వలన విద్యార్థినులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యను గమనించిన బీజేపీ కార్యకర్త వెంటనే మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు కి తెలియజేశారు. హరీష్ బాబు వెంటనే ఆ విషయం పై స్పందించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కి సమాచారం అందించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ విషయాన్ని తెలుసుకున్న వెంటనే చర్యలు తీసుకుని, పాఠశాలలో కొత్త ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ఆదేశాలు ఇచ్చారు. ఆయన ఆదేశాల మేరకు, ఆయన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు స్వయంగా ఆర్వో ప్లాంట్ ను ఏర్పాటు చేయించి, సంజీవపురం గ్రామంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో విద్యార్థినుల వినియోగానికి అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ %-% "ప్రజల సమస్యల పట్ల మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి స్పందన ఎప్పుడూ వేగవంతంగా ఉంటుంది. విద్యార్థినుల ఆరోగ్యం, సౌకర్యం దృష్ట్యా ఆయన వెంటనే స్పందించి చర్యలు తీసుకున్నందుకు మా బీజేపీ కార్యకర్తలందరం ధన్యవాదాలు తెలుపుతున్నాం. ఇది మంత్రి సత్య కుమార్ యాదవ్, ప్రజా సమస్యల పట్ల ఎంత కట్టుబడి ఉన్నారు చాటిచెబుతోంది" అన్నారు.

## పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలోని రాజీవ్ కాలనీలో ఎస్ పి వి ఎం డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ – 1 ప్రత్యేక శిబిరం లో భాగంగా ఆదివారం పాఠశాల ఆవరణంలో మరియు కాలనీలోని వీధులను శుభ్రపరిచారు. కాలనీ వాసులకు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ఎన్ ఎస్ ఎస్ పి ఓ మరియు అధ్యాపకులు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు మరియు కళాశాల అధ్యాపకులు ఆజాద్, బాల మోహన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## అవార్డులు అందుకున్న శ్రీ లలితా నాట్య కళానికేతన్

**- డాన్స్ మాస్టర్ బాబు బాలాజీ**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** అహోబిలంలో నిర్వహించిన జాతీయస్థాయి నవ నారసింహ నిత్యోత్సవాల్లో ధర్మవరం పట్టణానికి చెందిన శ్రీ లలిత నాట్య కళానికేతన్ గురువులు బాబు బాలాజీ కమలా బాలాజీ రామ లారీత్యాశ బృందం కు అవార్డులు దక్కాయి. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో భరతనాట్యం కూచిపూడి నాట్యం చేసి బాల ప్రహల్లాద అవార్డులు గురువులకు జ్వాలా నరసింహస్వామి అవార్డులను సంస్థ వ్యవస్థాపకులు పల్లెం శెట్టి సురేష్ అహోబిలం ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలస్వామి చేతులమీదుగా అవార్డులను అందుకోవడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ నాట్య ప్రదర్శనలో రామలాలిత్యతో పాటు అర్చన, లీల, దాత్రికా, దేవాన్షిత, యశస్విని, ఉదయ శ్రీ, ప్రజ్ఞ, జిష్టికా, నయానిక భవిజ్ఞా, హేమీషా, రితిమ, ఐసికా, అచ్యుతా, సాయి తదితరులు కూడా అవార్డులు పొందడం జరిగిందన్నారు.



## కార్తీక వనభోజన మహోత్సవం

**- అధ్యక్షులు చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్**




ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : అఖిల గాండ్ల సంక్షేమ సంఘం ధర్మవరం ఆధ్వర్యంలో బత్తలపల్లి రోడ్ నందు గల సిఎన్బి గార్డెన్ నందు గాండ్ల కుల బందువులు, కుల పెద్దలు అందరి కలయికతో కార్తీక మాస వన భోజన మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కుల బంధువులు అందరూ మొదట పరమశివునికి పూజా కార్యక్రమం నిర్వహించి తర్వాత కుల పెద్దల సమక్షంలో గాండ్ల సంఘం ఏర్పాటు, అభివృద్ధి కొరకు చేయాల్సిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షులు చెన్నంశెట్టి జగదీశ్వర ప్రసాద్ మాట్లాడుతూ ధర్మవరంలో గాండ్ల సంఘం ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా హాజరైన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గాండ్ల సంజీవయ్య, ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రమణి మాట్లాడుతూ మనం అభివృద్ధి చెందాలి అంటే విద్య అనేది ఎంతో ముఖ్యమని, అందరూ ఐక్యంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి జిల్లా అఖిల గాండ్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బసెట్టి గంగప్ప, కార్యనిర్వాహక అధ్యక్షుడు జోగన్న గారి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి గార్లదిన్న మల్లికార్జున, కోశాధికారి పుట్టపర్తి నరసింహులు, అనంతపురం జిల్లా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి మేడాపురం పసల వెంకట్రాముడు, కోశాధికారి గవ్వల లక్ష్మీ నారాయణ, ఓంకార్ బయన్న, కునుతురు నరసింహులు, చెన్నంశెట్టి రమేష్, చెన్నంశెట్టి శ్రీన, గోపాల్ తదితర గాండ్ల కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాక్ అసెంబ్లీకి ఎంపికైన శ్రీనిత్ రెడ్డి

**-ఆదర్శ పాఠశాల విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే పరిటాల సునీత**



రాప్తాడు మేజర్ న్యూస్:అమరావతిలో జరగబోయే మాక్ అసెంబ్లీకి ఎంపికైన విద్యార్థి శ్యామ్ శ్రీనిత్ రెడ్డిని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అభినందించారు. రాప్తాడు మండలంలోని ఆదర్శ పాఠశాలలో భారత రాజ్యాంగం" అంశంపై రాప్తాడు నియోజకవర్గ స్థాయిలో వకృత్వం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో ఆరు మండలాల విద్యార్థులు పాల్గొనగా.. ప్రతిభ చూపిన ఆరుగురు విద్యార్థులకు తిరిగి క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇందులో స్థానిక ఆదర్శ పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి శ్యామ్ శ్రీనిత్ రెడ్డి మాక్ అసెంబ్లీకి ఎంపికయ్యారు. ఆదర్శ పాఠశాల విద్యార్థితో పాటు ఉపాధ్యాయులు ఎమ్మెల్యే పరిటాల సునీతను ఆదివారం అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులను ఆమె అభినందించారు. శాలువా కప్పి సన్మానించారు. ఈనెల 26న జరగబోయే మాక్ అసెంబ్లీలో కూడా ప్రతిభ చూపించి..రాప్తాడు నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

## యాదవుల అభివృద్ధికి కృషి చేస్తా..



రామగిరి మేజర్ న్యూస్: పరిటాల కుటుంబానికి అత్యంత సన్నిహితుడుగా ఉంటూ, బీసీ సంక్షేమం కోసం మాజీ ఎంపీపీగా వారి అభివృద్ధికి కృషి చేసిన రామగిరి మండలంలోని. ఆర్ కొత్తపల్లి గ్రామానికి చెందిన పరంధామ యాదవ్ ను అఖిల భారతీయ రాష్ట్ర యాదవ సంఘానికి ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షుడు లాలా వెంగళరావు యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం పరంధామ యాదవ్ కు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన యాదవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరంధామ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యాదవుల అభివృద్ధికి కృషి చేస్తానని, ఉమ్మడి జిల్లాలో ఉన్న యాదవులకు అందుబాటులో ఉంటూ వారి అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## ధనాపురంలో వాల్మీకి మహర్షి విగ్రహ ఆవిష్కరణ



**పరిగి మేజర్ న్యూస్** :శ్రీ సత్యసాయి జిల్లా పరిగి మండలం ధనాపురం శిరీకోళం గ్రామంలో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో విగ్రహ ఆవిష్కరణ, జ్యోతుల మహోత్సవ కార్యక్రమం అదివారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మినారాయణ యంగ్ డైనమిక్ లీడర్ రాజగోపాల్ సర్పంచ్ ప్రభాకర్ పాల్గొని వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి వేదపండితులు మంత్రోచ్ఛరణలతో హెూమం, మంత్రస్థాపన పూజలు వైభవంగా నిర్వహించారు.యంగ్ డైనమిక్ లీడర్ రాజగోపాల్ మాట్లాడుతూ మానవుడి జీవన విధానానికి, ధర్మపాలనకు నిలువెత్తు సాక్షాత్కారం రామాయణమని, 23 వేల శ్లోకాలతో, ఏడు ఖండాలతో రామాయణ పవిత్ర మహాకావ్యాన్ని మనకు అందించిన గొప్ప మహర్షి చెడుపై మంచి విజయానికి రాముడి జీవితం శాశ్వతమైన నిదర్శనం ప్రేమ త్యాగం మరియు గౌరవం యొక్క కథ వాల్మీకి మహర్షి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని, సాధారణ మనిషి నుంచి ఒక మహా ఋషిగా ఎదిగి, మనుషులు మహా ఋషులవుతారని నిరూపించిన వాల్మీకి జీవిత చరిత్ర ఒక ఉదాహరణ అన్నారు. ఈ కార్యక్రమంలో వంశీ సురేష్ కిషోర్ రఘు సతీష్ శ్రీనివాసులు నాగప్ప రాము సోము రామాంజి బాబు జయప్ప తిప్పన్న మూర్తి అనిల్ రాము శివప్ప తదితరులు పాల్గొన్నారు

## జూడోలో హిందూపురం కె జి బి వి విద్యార్థినుల ఘనత



హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ రాష్ట్ర జూడో ఛాంపియన్‌షిప్‌కు హిందూపురం పట్టణంలోని కె జి బి వి పాఠశాల విద్యార్థినులు జిల్లా స్థాయి జూడో ఎంపికల్లో విశిష్ట ప్రతిభ చూపించి, రాష్ట్ర స్థాయి జూడో ఛాంపియన్‌షిప్‌కు ఎంపికయ్యారు. రానున్న నవంబర్ 6,7 తేదీల్లో కాకినాడలో జరగనున్న రాష్ట్ర పోటీల్లో వారు జిల్లా తరపున పాల్గొననున్నారు.జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచినఎస్. మషేరా , డి. సానియా బంగారు పతకాలను సాధించారు,ఈ విజయంతో హిందూపురం కె జి బి వి పాఠశాల పేరు గర్వంగా నిలిచింది. విద్యార్థినులు తమ విజయంలో ప్రధాన పాత్ర పోషించిన హెడ్ మేడం జే. మాధవి, పీ ఇ టి సావిత్రి జూడో ఎన్ ఐ ఎస్ కోచ్ ఎన్. ఆర్. ప్రవీణ్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు.పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు విద్యార్థినులను అభినందిస్తూ, రాబోయే రాష్ట్ర స్థాయి జూడో ఛాంపియన్‌షిప్‌లో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.

## సత్యసాయి జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని ముఖ్యమంత్రి కి సిపిఐ జిల్లా కార్యదర్శి వినతి




**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో జిల్లాల విభజన అనంతరం జిల్లా వెనుకబడి ఉందని, ఉపాధి లేక జిల్లా లోని ప్రజలు బెంగళూరు చెన్నై తదితర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని, సాగు చేస్తున్న పంటలు చేతికందగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ తలుపుల మండలం పెద్దన్నవారి పల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా వేదిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ వినతి పత్రం అందజేశారు. హంద్రీనీవా పనులను త్వరితగతిన పూర్తి చేసి చెరువుల తోపాటు జిల్లాలోని 2.60 లక్షల ఎకరాలకు నీరు అందించాలని, పెనుకొండ లోని మెడికల్ కళాశాలను ప్రభుత్వ ఆధ్వర్యంలోని పూర్తి చేయాలని, ప్రభుత్వమే నిర్వాహణ కొనసాగించాలని, అర్హులైన వారందరికీ పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాలలో మూడు సెంట్లు ఇంటి పట్టాలు ఇవ్వాలని, కదిరి లో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని, పుట్టపర్తి విమానాశ్రయం అభివృద్ధి చేసి విమానాల రాకపోకలనం చేయించాలని, ఎన్ పి కుంట లో ఉన్న సోలార్ తోనే ఇబ్బంది పడుతున్న ప్రధాని గారికి ఆ విన్నప సోలార్ వద్దని, మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలకు అమర్చాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ముఖ్యమంత్రికి విన్నచినట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య తెలిపారు.

## రోడ్డు పై మురుగునీటి ప్రవాహం.. ఇబ్బందులలో స్థానికులు



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** స్థానిక దొరిగల్లు రోడ్డు లోని వెలుగు కార్యాలయం ప్రాంత సమీపంలో మురుగు కాలువల్లో చెత్తా చెదారాలతో నిండి పోయి.. మురుగునీరు ముందుకు వెళ్లలేని దుస్థితి నెలకొంది. ఈ కారణంగా మురుగునీరు రహదారిపైకి, చుట్టుపక్కల ఇళ్ల పరిసర ప్రాంతాల్లో ప్రవహించడంతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నట్లు స్థానికులు వాపోయారు. అధికారులు, సిబ్బంది, గృహస్థుల నిర్లక్ష్యం కారణంగా మురుగు వెళ్లే కాలువ మట్టి, చెత్త చెదారాలతో నిండిపోవడం జరిగిందని, వాటిని సకాలంలో శుభ్రపరచక పోవడంతో మురుగు నీరు ముందుకు ప్రవహించలేక రహదారిపైకి రావడం జరిగిందన్నారు. తద్వారా ఈ ప్రాంతమంతా దుర్గంధ భరితంగా మారిందని, దోమలు పెరిగి అనారోగ్యాలకు గురి అవుతున్నామని, వాహనాల రాకపోకల సమయం లో మురుగునీరు పాదాచారుల పై పడుతోందని, స్థానిక దేవాలయానికి వెళ్లే భక్తులు సైతం తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని వారు తెలిపారు. స్థానికులు, పాదాచారులు ఇబ్బందులు గుర్తించి పంచాయతీ సిబ్బంది కాలువలను సత్వర మే మరమ్మత్తు చేయించి, మురుగు నీరు వీధుల్లోకి రాకుండా చర్యలు తీసుకోవాలని అక్కడి వాసులు కోరారు.

## వసతి గృహాల విద్యార్థుల సమస్యలపై ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ చూపాలి



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** ఎస్సీ,ఎస్టీ, బిసి హాస్ట ల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆదివారం ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు రాంప్రసాద్ నాయక్ తెలిపారు. ఈ సంద ర్భంగా రాంప్రసాద్ నాయక్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి వసతి గృహాలు నందు వార్డెన్లు అందుబాటులో లేకపోవడం, విద్యార్థులకు మెనూ ప్రకారం సదుపాయాలు కల్పించి, వసతి గృహాల నందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అదే విధంగా క్రింది స్థాయి ఉద్యోగులను చిన్నపాటి విషయాలకే మెమో ఇస్తామంటూ వార్డెన్లు భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఉన్నతాధికారులు వసతిగృహాలు నందు రాత్రి సమయంలో బస చేసి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకుని, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, వార్డెన్లకు టైం స్కేల్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, క్రింది స్థాయి ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేసే వార్డెన్లపై జిల్లా స్థాయి ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ చూపి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జీపు యాత్ర జయప్రదం చేయండి

### ఎస్ఎఫ్ఐ అనంతపురం జిల్లా సహాయ కార్యదర్శి .హరూన్ రషీద్



**కూడేరు మేజర్ న్యూస్:** నవంబర్ 3 తేదీ నుండి 7 తేదీ వరకు అనంతపురం జిల్లా విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జీపు యాత్ర ను జయప్రదం చేయాలి అని దీనికి సంబంధించినటువంటి కరపత్రాలు ఎస్ఎఫ్ఐ అనంతపురం జిల్లా సహాయ కార్యదర్శి .హరూన్ రషీద్ విడుదల చేశారు వారు మాట్లాడుతూ..... ఈ జీపు యాత్రకు విద్యార్థులు, యువత, మేధావులు కలిసి జయప్రదం చేయాలని అలాగే ఎస్ కే యూనివర్సిటీ,జె ఎన్ టి యూ సెంట్రల్ యూనివర్సిటీ లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలి అలాగే ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు కావున వజ్రకరూరు మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి అలాగే ఉరవకొండ లో ఉన్నటువంటి బాలికల జూనియర్ కళాశాలకు విద్యార్థులకు అనుగుణంగా కళాశాల భవనాలు ఏర్పాటు చేయాలి, మరియు పెండింగ్లో ఉన్నటువంటి 6800 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే ఈ ప్రభుత్వం విడుదల చేయాలి, మరియు ఇంటర్ విద్య తీవ్రంగా దిగజారింది అనడానికి నిదర్శనం మొన్న ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రంలోనే మన జిల్లా వెనుకబడి ఉంది సగానికి పైగా విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణత కాలేకపోయారు, శాశ్విత ప్రాతిపదికన అధ్యాపకులు లేక పాఠ్యపుస్తకాలు ఇవ్వకుండా మౌలిక సదుపాయాల ఏమిటో , ల్యాబులు, లైబ్రరీలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కొన్ని కళాశాలలో పర్మినెంట్ పోస్టులు కేవలం ప్రిన్సిపల్ లకే పరిమితం అయిందంటే ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఎంత నిర్లక్ష్యం చేపడుతున్నాయో మనం అర్థం చేసుకోవచ్చు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాత పద్ధతిలోనే కళాశాల సమయం కొనసాగించాలి, ఇక కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులకు అడ్డు అదుపు లేదు, వివిధ కోర్సులు పెట్టి తల్లిదండ్రులను మోసం చేసి లక్షల్లో ఫీజు దోచుకుంటున్నారు, ప్రభుత్వం నిబంధనలు ఏమాత్రం పాటించడం లేదు, ప్రభుత్వం జిల్లాలో ప్రకటించిన ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ప్రకటనకే పరిమితమైనాయి. దీనిపై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి లేనిచో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని ఈ సందర్భంగా హెచ్చరించడం అయినది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అనంతపురం జిల్లా సహాయ కార్యదర్శి హరూన్ రషీద్, ఉరవకొండ మండల అధ్యక్షుడు రాజేష్ ఎస్ఎఫ్ఐ నాయకులు అభిషేక్ , పవన్, అరవింద్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపిలోకి చేరిక

**అమడగూరు, మేజర్ న్యూస్:** మండలంలోని జేకేపల్లి కి చెందిన, ఉమెన్ రైట్స్ జిల్లా ఇన్చార్జ్ నారాయణ స్వామి, వినోద్ లు ఆదివారం మండల బిజెపి అధ్యక్షుడు వేమ నారాయణ, సీనియర్ నాయకులు మేకల శ్రీనివాసులు సమక్షంలో బిజెపిలోకి చేరారు. వారికి నాయకులు పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాలుగా భారత ప్రధానిగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ ఆదేశాల మేరకు మండలం లో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా ఆర్గానిక్ రాష్ట్ర కన్వీనర్ శరత్ కుమార్ రెడ్డి, రాయలసీమ జోనల్ ఇంచార్జ్ వారి నాయక్, సీనియర్ నాయకులు జై చంద్ర రెడ్డి ,సుబ్బిరెడ్డి, కొండాపురం గంగు లప్ప, హరి, వేణు తదితరులకు వారు ధన్యవాదాలు తెలిపారు.

## రెండు రోజులు పాటు తాగునీటి సరఫరా నిలిపివేత

**కదిరి, మేజర్ న్యూస్:** కదిరి పట్టణానికి పార్నపల్లి చిత్రావతి రిజర్వాయర్ నుంచి కదిరి పట్టణానికి సరఫరా అవుతున్న 3, 4వ తేదీలలో సరఫరా ఉండదని మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ తెలిపారు. మలకవేమల పంప్ హౌస్ వద్ద 600 ఏం ఏం ఎంఎస్ పైప్, 500 యం యం ది నాన్ రిటర్న్ వాల్ మరమ్మతులకు గురైనందున రెండు రోజుల పాటు తాగునీటి సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పట్టణవాసులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.




## జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం

**బుక్కపట్నం మేజర్ న్యూస్:** పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో భాగంగా 6 వ రోజు పట్టణంలోని తోటగిరి మొదలకు ప్రాంతాల్లో ప్రభుత్వ పథకాలు మరియు జిఎస్టి 2.0 ప్రజలు అవగాహన కల్పిస్తున్న కల్పిస్తున్నామని జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రతాప్ తెలియజేశారు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వాటిని గురించి వివరించడం జరిగింది. దీనిలో భాగంగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మాత్యులు మరియు జౌలీ చేనేత శాకామాత్రులైన శ్రీమతి సవితమ్మ ఒక వివాహ నిమిత్తం వెళ్తుండగా విద్యార్థులు చూసి కారు దిగి ప్రభుత్వ పథకాలు అమలు ప్రజలకు ఏ విధంగా లబ్ధి చేయబోతున్నాయి లేదో ప్రజలను ఇంటింటికీ తిరిగి వాళ్ళని ప్రభుత్వ పథకాల్లో భాగస్వాములు చేయడంలో విద్యార్థులు చేస్తున్న వంటి ఇంటింటి ప్రచారాన్ని అభినందిస్తూ ఎప్పటికప్పుడు ప్రజల్లో ఇలాంటివి ప్రభుత్వ పథకాలే కాకుండా మీరు చేస్తున్నటువంటి ఈ ఏడు రోజుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా గగన్ మహల్ క్లీన్ , చెట్లు నాటడం , డెంగు వ్యాధి నివారణ పై పరిసరాల పరిశుభ్రత పై మీరు చేస్తున్నటువంటి కృషిని అభినందించారు ప్రభుత్వ పథకాలను ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రజలకు తెలియజేయడంలో ముందుండాలని రాష్ట్ర బీసీ శాఖ మాత్యులు చేనేత జోలి శాఖ మాత్యులు సవితమ్మ కొనియాడారు





## మాంటిసోరి ఎలైట్ పాఠశాలలో ఘనంగా చిల్డ్రన్స్ డే

**రాప్తాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలోనీ మాంటిసోరి ఎలైట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చిల్డ్రన్స్ డే వేడుకలను పాఠశాల నిర్వాహకులు కృష్ణ భరత్, సమీరా రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల బాల, బాలికలు డాన్స్, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. అనంతరం పాఠశాల నిర్వాహకులు, అతిథులు చిల్డ్రన్స్ డే ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కరువైన ఆహ్లాదం : చిత్రావతి జలాశయం వద్ద

# పర్యాటక సదుపాయాల దుస్థితి!







**తాడిమర్రి మేజర్ న్యూస్ :** కడప , శ్రీ సత్యసాయి జిల్లాల నడుమ ఆహ్లాదకరమైన వాతావరణంలో కొలువై ఉన్న చిత్రావతి జలాశయం (చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్) వద్ద పర్యాటక సదుపాయాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ప్రత్యేకించి, ప్రతి సెలవు దినాలలో కుటుంబ సమేతంగా, పిల్లలు, వృద్ధులు ఆనందం కోసం ఇక్కడికి వస్తున్నప్పటికీ, కనీస సదుపాయాలు లేకపోవడం పర్యాటకులను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. గతంలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం ఆర్భాటంగా ఏర్పాటు చేసిన సదుపాయాలు, ఆట పరికరాలు నేడు వికలావస్థకు చేరుకున్నాయి. పిల్లల ఆట స్థలం దుస్థితి: చిన్న పిల్లలు ఆడుకునేందుకు ఏర్పాటు చేసిన ఆట పరికరాలలో ఒక పరికరం తప్ప మిగిలినవన్నీ విరిగిపోయి, నిరుపయోగంగా పడి ఉన్నాయి . ప్రమాదకరంగా జారుడుబండ: ముఖ్యంగా, పిల్లలు అత్యంత ఇష్టపడే జారుడుబండ కింద ఉండాల్సిన ఇసుక కరువై, గట్టి సిమెంట్ దిమ్మలు పైకి తేలి ఉన్నాయి. దీనివల్ల చిన్న పిల్లలకు ప్రమాదాలు పొంచి ఉన్నాయని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. బోటింగ్ సౌకర్యం: స్పీడ్ బోట్లకు చోటు కరువు జలాశయం వద్ద బోటింగ్ సౌకర్యం ఉన్నప్పటికీ, పర్యాటకులు ఎక్కువ కోరుకునే వేగంగా వెళ్లే స్పీడ్ బోటింగ్స్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురాలేదు. కేవలం నిదానంగా వెళ్లే బోటింగ్స్ మాత్రమే ఉండటం పట్ల బోటింగ్ ప్రియులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. డ్యాం అందాలను వీక్షించడానికి, సరదాగా గడపడానికి డ్యాం వద్దకు వచ్చే వారిలో చాలామంది బోటింగ్ పైనే ఇష్టం పెంచుకుంటారు. వైఎస్సార్ లేక్ వ్యూ రెస్టారెంట్ మూతపడింది ఇక్కడ అద్భుతంగా, సుందరంగా నిర్మించిన వైఎస్సార్ లేక్ వ్యూ రెస్టారెంట్ ఇంతవరకు ప్రారంభం కాలేదు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు కనీస ఆహార, పానీయాల సదుపాయాలు లేకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. స్థానికుల విజ్ఞప్తి – తక్షణ చర్యలు అవసరం ఈ పరిస్థితిపై స్థానికులు, పర్యాటకులు ఏపీ పర్యాటక రంగాన్ని వెంటనే అప్రమత్తం చేయాలని కోరుతున్నారు. “చిత్రావతి జలాశయం ప్రాంతం ఎంతో అద్భుతమైన పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందే సామర్థ్యం ఉంది. ఈ ప్రాంత పర్యాటక అభివృద్ధికి తోడ్పడాలంటే, విరిగిపోయిన ఆట పరికరాలను బాగుచేయడం, జారుడుబండ కింద ఇసుకను నింపడం వంటి తక్షణ మరమ్మతులు చేపట్టాలి.” అని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. అదేవిధంగా, పూర్తిస్థాయి బోటింగ్ సదుపాయాలను, ముఖ్యంగా స్పీడ్ బోట్లను అందుబాటులోకి తీసుకొచ్చి, పర్యాటకులకు ఆహ్లాదకర మైన అనుభూతిని అందించాలి. ఎంతో వ్యయంతో నిర్మించిన వైఎస్సార్ లేక్ వ్యూ రెస్టారెంట్‌ను తక్షణమే ప్రారంభించి, పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురా వాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, కావున ప్రభుత్వం ఈ విషయంపై దృష్టి సారించి, చిత్రావతి జలాశయాన్ని రాష్ట్రంలోనే ప్రధాన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ప్రజలు ఆశిస్తున్నారు.

---

### హెచ్ ఎల్ సి బ్రిడ్జికి

## లీకేజీలు పడ్డాయా.. పెట్టారా?

**వృధాగా హగిరి పాలవుతున్న తాగునీరు**
**ప్రజల్లో పలు అనుమానాలు**



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రంలోని కలేకుర్తి దగ్గర హెచ్ ఎల్ సి బ్రిడ్జికి చాలా కాలంగా నీరు లీకేజీలు కొనసాగుతూ ఉన్నాయి. ఈ లీకేజ్ నీళ్లు ఆగిరిపాలవుతున్న అధికారులు పర్యవేక్షణ లోపం వలన ఇన్ని రోజులు కొనసాగింది ఎన్నో ఏళ్లుగా ఈ లీకేజీలు కొనసాగుతున్న అధికారులకు ఇప్పుడు కనపడ్డాయని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఈ నీటితోనే చాలామంది రైతులు పంటలు పండించుకుంటున్నారు. మరి ఇన్ని సంవత్సరాలు కనబడని లీకేజీలు ఈసారి కనపడటం చూస్తే అధికారులకు మామూలు ముట్టలేదేమో అని ప్రజలు బహిరంగ చర్చించు కుంటున్నారు.కలేకుర్తి దగ్గర హెచ్ ఎల్ సి కెనాల్ బ్రిడ్జి దగ్గర మట్టి వస్తున్నా నీటిని గమనించి అక్కడికి వెళ్లి మరమ్మతులు గావించారు. ఈ కార్యక్రమంలో డి దివాకర్ రెడ్డి జెఇ, నరేంద్ర మారుతి, చెరువు ప్రెసిడెంట్ బిటి రమేష్ పర్యవేక్షిస్తున్నారు. నేడు కూడా ఇక్కడే ఉండి పర్యవేక్షిస్తారని అధికారులు తెలిపారు.

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

## పునరుద్ధరించుటకు చర్యలు

**- గ్రామ సర్పంచి కోకా ముత్యాలమ్మ**



కంబదూరు, మేజర్ న్యూస్ : చెన్నంపల్లి గ్రామం పంచాయతీలో ఉన్న ప్రాథమిక వైద్య కేంద్రం ప్రస్తుత పరిస్థితి చూసి సర్పంచ్ కోకా ముత్యాలమ్మ పునరుద్ధరించుటకు చర్యలు ప్రారంభించారు. దశాబ్దాల కాలంగా ఎందరికో ఎన్నో వైద్య సేవలు అందిస్తూ వస్తున్న భవనం యొక్క నేటి ఈ స్థితి చూసి పునరుద్ధరించుటకు పనులు ప్రారంభించారు. అలాగే అతి తక్కువ కాలంలో అభివృద్ధి పనులు పూర్తి చేసి, ప్రజలకు వైద్య సిబందితో మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేస్తాం అని హామీ ఇచ్చారు. అడిగిన వెంటనే గ్రామ అభివృద్ధి కోసం అక్కులప్ప అన్న (వైజాగ్) జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న హెూటల్, అంగడి తానే స్వయంగా వచ్చి తొలగించటానికి నేను సైతం అంటూ ముందుకు వచ్చారు. వైజాగ్ అక్కులప్పను ప్రజలు అభినందించారు అందుకు సహకారం అందించిన మాజీ సర్పంచ్ ఏం జీ రాజశేఖర్, ఎంపీటీసీ లక్ష్మయ్య, గొల్ల వెంకటేశప్ప, రమేష్, జి ఫీల్డ్ అసిస్టెంట్ గణేష్, దినేశ్ కార్తీక్ డికె, రాజేష్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. సర్పంచ్ వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## మాజీ మంత్రి అరెస్ట్‌ను ఖండించిన మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వరరెడ్డి

**ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే జోగి రమేష్ ను అరెస్ట్ చేశారు**
**వైస్సార్సీపీ నేతలను అరెస్ట్ చేసి చంద్రబాబు,**
**లోకేష్ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారు**
**భవిష్యత్ లో వీటికి తెలుగుదేశం పార్టీ మూల్యం చెల్లించుకోక తప్పదు**




ఉరవకొండ, మేజర్ న్యూస్ : మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ ను అనంతపురం జిల్లా ఉరవకొండ వైఎస్సార్సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వరరెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టి మళ్లించడానికి జోగి రమేష్ అన్యాయంగా అరెస్టు చేశారని ఆరోపించారు. నకిలీ మద్యం కేసులో టీడీపీ మనుషుల ప్రమేయం లేకపోతే సీబీఐ చేత విచారణకు భయమెందుకు చంద్రబాబు అని విశ్వేశ్వరరెడ్డి ప్రశ్నించారు. ఉరవకొండ వైస్సార్సీపీ కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వరరెడ్డి ఆదివారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం పై మండిపడ్డారు. వైస్సార్సీపీ నేతలను అరెస్ట్ చేసి చంద్రబాబు, లోకేష్ పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. దొంగే దొంగ అన్నట్లుగా నకిలీ మద్యం తయారు చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన టీడీపీ వైస్సార్సీపీ పై బురద జల్లుతోందని చెప్పారు. చంద్రబాబు చేస్తున్న ప్రతి పనికి రాబోయే రోజుల్లో మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వీరన్న, పట్టణ అధ్యక్షుడు ఈడిగ ప్రసాద్, మూలగిరి పల్లి ఓబన్న, బి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

### వ్యవసాయ విస్తరణ అధికారుల

### సంఘం జిల్లా

## నూతన కమిటీ ఎన్నిక



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** వ్యవసాయ శాఖ విస్తరణ అధికారుల సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నికలు ఆదివారం నగరంలోని ఉద్యాన శిక్షణ కేంద్రంలో నిర్వహించారు. ఎన్నికల అధికారులుగా రాష్ట్ర వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్ రెడ్డి, సహాయ ఎన్నికల అధికారి నరసింహ, అశోక్ , శ్రీనివాసరావులు వ్యవహరించారు.

ఈ ఎన్నికలలో వ్యవసాయ విస్తరణాధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా బ్యాళ్ల మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా జి. ఆదినారాయణ, కోశాధికారిగా పి.శ్వేతా,సహ అధ్యక్షులుగా యన్.ఆంజనేయులు , వైస్ ప్రెసిడెంట్గా జోష్నా, సుజిత,దిలీప్ కుమార్ జాయింట్ సెక్రటరీగా మనోజ్ కుమార్, భరత్ రాజ్, భాగ్యశ్రీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా రామన్న, పబ్లిక్ సెక్రెటరీగా మణికంఠకుమార్, ఈసీ సభ్యులను ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ బి.మురళీకృష్ణ, ఆదినారాయణ మాట్లాడుతూ అసోసియేషన్ ఆధ్వర్యంలో వ్యవసాయ విస్తరణ అధికారుల సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్న నూతన అసోసియేషన్ సభ్యులకు వ్యవసాయ అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఎ. వెంకట కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

# మహేంద్ర గ్రానైట్స్ గ్యాలరీను ఆదరించండి

**-మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి**



అమరాపురం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక ఇందిరమ్మ కాలనీలో మహేంద్ర గ్రానైట్ టైల్స్ గ్యాలరీ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, జిల్లా లీగల్సేల్ ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మహేంద్ర గ్రానైట్ టైల్స్ గ్యాలరీ యజమాని నాగభూషణ్ వచ్చిన అతిథులకు పులహారాలు వేసి శాలువాతో ఘనంగా సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కృష్ణమూర్తి, సింగల్ విండో అధ్యక్షులు గణేష్, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజ్, సింగల్ విండో డైరెక్టర్ దాదా పీర్, సర్పంచ్ లోకేష్, ధనుంజయ, మారుతి ప్రసాద్ క్లస్టర్ కన్వీనర్లు నవీన్ కుమార్ క్లస్టర్ కు కన్వీనర్లు బీటీ చిన్నప్ప, మంజు తారక్, ఏపీఎంసీ మార్కెట్ డైరెక్టర్ చంద్రశేఖర్ గుప్తా, పంచాయతీ కన్వీనర్లు బిఎస్ నాగరాజు, తమ్ముడే పల్లి నాగరాజ్, మాజీ మండల్ కన్వీనర్ శివ రుద్రప్ప, డీలర్ సంఘం అధ్యక్షులు తిప్పేస్వామి, డీలర్ సంఘం ఉపాధ్యక్షులు హనుమంతరాయుడు, యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్, హాలుకూరు శ్రీనివాస్, ఒకలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచులు చంద్రశేఖర్ గౌడ్ శకునప్ప, నిద్ర గట్ట హనుమంతరాయప్ప హుదుగురు ప్రకాష్ రవికుమార్, వలస రామ్మూర్తి , మాజీ ఎంపీటీసీ లింగరాజు యూనిట్ ఇంచార్జ్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంక్షేమ హాస్టల్లో వార్డెన్ల పోస్టులను భర్తీ చేయాలి

**- బుక్కపట్నంలో అర్ధాంతరంగా ఆగిపోయిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలను పూర్తి చేయాలి**
**- ముఖ్యమంత్రి విద్యార్థి సంఘం నాయకులు వినతి**



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంక్షేమ హాస్టల్లో వార్డెన్ల పోస్టులు భర్తీ చేసే బుక్కపట్నంలో అర్ధాంతరంగా ఆగిపోయిన డిగ్రీ కళాశాలను పూర్తి చేయలని ఏ ఐ ఎస్ బి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతలయ్య రాష్ట్ర మెంబెర్ జగదీష్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విన్నవి ంచారు.సత్య జిల్లా జిల్లా తలుపుల మండలానికి వచ్చిన సందర్భంగా వారు వినతి పత్రం సమర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంక్షేమ హాస్టల్లో వార్డెన్ల పోస్టులు ఖాళీగా ఉండటం వలన రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా బుక్కపట్నం మండల కేంద్రంలో గతంలో అక్కడ ఒక డిగ్రీ కళాశాల ప్రభుత్వం ఏర్పాటు చేసి అర్ధాంతరంగా ఆ కళాశాలను బిల్డింగ్ కన్స్ట్రక్షన్ జరుగుతుండగానే నిలిపివేయడంజరిగిందన్నారు. వాటిని వెంటనే పూర్తిచేసి పేద విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని వారు విన్నవించారు. ఈ కార్యక్రమం లో నాయకులు మురళి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరంలో 8న జరిగే భక్త కనకదాస జయంతికి తరలిరండి



ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్: ధర్మవరంలో ఈనెల 8న జరిగే భక్త కనకదాస జయంతి వేడుకలకు భారీగా తరలి రావాలని కురుబ సంఘం నాయకులు పేర్కొన్నారు. యశోదమ్మ వకీలు పెద్దయ్య కురుబ కళ్యాణ మండపంలో జరిగిన కురుబ సంగం సమావేశంలో కళ్యాణమండపం ప్రెసిడెంటు మాలగుండ్ల మల్లికార్జున ఏపీ సీడ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం నాయకులు పూజారి నర్సింహులు కళ్యాణ మండపం సెక్రెటరీ కప్పలబలరాం కోటి వెంకటేష్ గవ్వల నారాయణస్వామి గిరక నాగేంద్ర బెల్లం తిరుపల్ గవ్వల బాబు బులగుండ్ల రాజా పోతుకుంట రమేష్. గిరక.నారాయణస్వామి .బిసి మల్లన్న టీచర్ సంగం ప్రెసిడెంట్. కపాడం ఈశ్వరయ్య. చికెన్ నాగేంద్ర. గస్తీ నాగభూషణ. గవ్వల ఆది. టీచర్ గోవిందు కోటి సంజీవ్ పాల్గొన్నారు.

## భారతీయ కుటుంబ వ్యవస్థ ఉత్తమ వ్యవస్థ

**- ఖండ ఉపాధ్యాయ ప్రముఖ అన్నం అరవింద్**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : భారతీయ కుటుంబ వ్యవస్థకు ఉత్తమ వ్యవస్థ ఆర్ఎస్ఎస్ మాత్రమే అవుతుందని కండ ఉపాధ్యాయ ప్రముఖ అన్నం అరవింద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా గాంధీనగర్ ఉప బస్తీలో వివిధ సేవా కార్యక్రమాలను తెలియజెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు కేతా గోపాలు, చట్టా నారాయణస్వామి, డిజైనర్ నాగరాజు, జిల్లా సహకార దర్శి శరత్ బాబు, విభాగ్ ప్రచార ప్రముఖ వివేకానందా తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే లక్ష్యం



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే మా లక్ష్యము అని యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం కోశాధికారి వంకదారి మోహన్, క్యాంపు చైర్మన్ వంకదారి రామచంద్ర గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) ఉచిత ఐఓఎల్ కంటి వైద్య శిబిరమును నిర్వహించారు. ఈ శిబిరంలో 79మందికు కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో 43మంది కంటి ఆపరేషన్లకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార దర్శి గొర్రె రమేష్ బాబు, పోలా ప్రభాకర్, వైకే శ్రీనివాసులు, పిఆర్వో రాధాకృష్ణ, కోటేశ్వరరావు, కేతా లోకేష్, రామాంజనేయులు, నాగార్జున పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా.. కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం



కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండలం అచ్చంపల్లి గ్రామంలో కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య హాజరయ్యారు. అచ్చంపల్లి గ్రామస్తులతో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ములకనూరు తిమ్మరాయుడు, డాక్టర్ల విభాగం జిల్లా అధ్యక్షులు బొమ్మయ్య, కంబదూరు మండల కన్వీనర్ కదిరిదేవరపల్లి హనుమంతరాయుడు, ఎంపీపీ భీమేష్, జడ్పిటిసి గుద్దిళ్ళ నాగరాజు, బ్రహ్మసముద్రం, కళ్యాణదుర్గం రూరల్ కన్వీనర్లు చంద్రశేఖర్ రెడ్డి, గోళ్ళ సూరి, స్థానిక ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి కంబళి, గొర్రె పిల్లను బహూకరించడం ఆనందంగా ఉంది

**-జిల్లా కురుబ సంఘం ప్రధాన కార్య దర్శి బండి మల్లికార్జున**



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** తలుపుల మండలం పెద్దన్నవారిపల్లె లో నిర్వహించిన ఈ వారం ప్రజా సేవలో ప్రజావేదిక కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తో కలిసి తమ సంప్రదాయ మర్యాదల మేరకు కంబలి, గొర్రె పిల్లను బహూకరించడం ఆనంద దాయకంగా ఉందని జిల్లా కురుబ సంఘ ప్రధాన కార్యదర్శి బండి మల్లికార్జున తెలిపారు. ఈ సంద ర్భంగా బండి మల్లికార్జున మాట్లాడుతూ నవ్యాంధ్రను దేశంలోనే అగ్రగామిగా నిలపడానికి అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వేలాది మంది హాజరు ప్రజావేదికలో కలవడం, మాట్లాడడం తమ సంప్రదాయాల మేరకు కంబలి, గొర్రె పిల్లను బహూకరించడం వాటిని చంద్ర బాబు స్వీకరించడం ఆనందంగా ఉందన్నారు..ఈ సందర్భంగా జిల్లావ్యాప్తంగా గల కురుబ సామాజిక వర్గ ఆర్థిక సామాజిక , రాజకీయ, జీవన విధానం, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ముఖ్య మంత్రి దృష్టికి తీసుకుని రావడం జరిగిందన్నారు. కురుబ సామాజిక సమగ్ర ఆర్థిక అభివృద్ధి కోసం సాయం అందించాలని కోరడం జరిగిందన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తెదేపా నాయకులు

**రామగిరి మేజర్ న్యూస్:** ప్రియతమ నేత రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు ఆదివారం జరగబోయే ఇండియా, సౌత్ ఆఫ్రికా మహిళ క్రికెట్ వరల్డ్ కప్ ఫైనల్ సందర్భంగా తిరుమల దేవర దేవస్థానం నందు ఫైనల్ మ్యాచ్ సౌత్ ఆఫ్రికా పై ఇండియా మ్యాచ్ గెలవాలని రామగిరి మండల తెదేప నాయకులందరూ మండల కేంద్రంలోని గంగంపల్లి సమీపంలో ఉన్న వెంకటేశ్వర స్వామికి పూజలు చేయించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రామ్మూర్తి నాయుడు, మండల కన్వీనర్ సుధాకర్, సింగల్ విండో అధ్యక్షులు ముత్యాలు, ఎంపీటీసీ శ్రీనివాసులు, మండల నాయకులు మారుతి ప్రసాద్, లింగా శ్రీధర్ నాయుడు, క్లస్టర్ చిత్రంజన్, ఏపీ ముత్యాలు, షేషు, రఘరాములు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## జూడోలో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు...



రామగిరి మేజర్ న్యూస్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు నిర్వహించిన జిల్లా స్థాయి జూడో సెలక్షన్స్ లో పేరూరు మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. అండర్ 17 క్యాటగిరి లో కే అభి మరియు హెచ్ కార్తిక్ అనే విద్యార్థులు రాష్ట్రస్థాయి కి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రమేష్ శెట్టి తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను, పి ఈ టి చంద్రకళను ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

## భగవద్గీత పోటీల్లో జిల్లా స్థాయిలో మెరిసిన చిన్నారులు

**చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో ఘనంగా బహుమతుల ప్రదానోత్సవం**



హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ డీవీడీబీఎస్ చిన్మయ విద్యాలయంలో ఇటీవల నిర్వహించిన భగవద్గీతా పఠన పోటీల బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ పోటీల్లో దాదాపు 1700 మంది చిన్నారులు పాల్గొనడం విశేషం.ఇందులో 33 మంది విద్యార్థులు అంతర పాఠశాల స్థాయిలో విజయం సాధించి, జిల్లా స్థాయికి అర్హత సాధించారు. జిల్లాస్థాయిలో యూరో కిడ్స్‌లో యూకేజీ చదువుతున్న చి. తారక్, డీవీడీబీఎస్ చిన్మయ విద్యాలయంలో రెండో తరగతి చదువుతున్న చి. సాయి జోష్నికలు మొదటి స్థానాన్ని సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమని చిన్మయ మిషన్ అధ్యక్షులు మల్లికార్జున, ప్రోగ్రాం కన్వీనర్ ఎస్. శ్రీనివాస్ మూర్తి, మిషన్ సెక్రటరీ రఘునందన్ గుప్తా, విద్యాలయ కరస్పాండెంట్ భీమరాజు, మిషన్ వైస్ ప్రెసిడెంట్ మంజులమ్మ , మిషన్ సభ్యులు తెలిపారు.కార్యక్రమంలో విద్యాలయ ప్రిన్సిపల్ కె. సరళ, అకాడెమిక్ డీన్ జి. ఉషా, ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ సుబ్బారెడ్డి, అనురాధ, వైస్ ప్రిన్సిపాల్ మహేష్ బాబు, ఇన్‌చార్జ్‌లు డి.యు.ఎన్. లక్ష్మి, ప్రత్యూష, అనూజ, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

# టీడీపీ కుటుంబసభ్యులకు ప్రమాద భీమా





## మంజూరు ఉత్తర్వులు అందజేసిన ఎమ్మెల్యే కాలవ

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలకు టీడీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. పార్టీ సభ్యత్వం తీసుకుని ప్రమాదంలో మృతి చెందిన ఇరు కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ. 5 లక్షలు చొప్పున మంజూరైన భీమా పత్రాలను ఆయన ఆదివారం తన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డి.హీరేహాళ్ మండలం కూడ్లూరు గ్రామానికి చెందిన లక్ష్మణ్ణ, అదే మండలానికి చెందిన నవీన్ కుమార్ వేరువేరు ప్రమాదాల్లో మృతి చెందగా ఆ కుటుంబాలు ఆర్థిక సమస్యలతో సతమతం అయ్యాయన్నారు. ఆ ఇరువురి మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఇంటి పెద్ద దిక్కులను కోల్పోయిన కుటుంబాలు ఆత్మస్థైర్యంతో నిలబడడానికి ఈ చేయూత ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ణ భార్య లక్ష్మీనారాయణమ్మకు , నవీన్ కుమార్ తరపున లావణ్యకు మంజూరు పత్రాలను అందజేసి, మీ కుటుంబాలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.



## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి నాయకులు

**మడకశిర మేజర్ న్యూస్:** వైయస్సార్సీపి రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి సురేష్ కుమార్ రెడ్డి అదేవిధంగా సుధీర్ రెడ్డి ల నూతన గృహప్రవేశ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ ఆ శుభ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి వైసి గోవర్ధన్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ జెడ్పిటిసి జిబి శివకుమార్ ,రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు హలుకూరు కాంతరాజు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అమరాపురం మండల కన్వీనర్ త్రిలోకనాథ్, మడకశిర పట్టణ కన్వీనర్ రామి రెడ్డి , నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు శివన్న,సర్పంచ్ లు అశ్వర్థ, నాగరాజు,మడకశిర పట్టణ మహిళా అధ్యక్షురాలు అంజలి, ముస్లిం ఐక్యవేదిక నియోజకవర్గం అధ్యక్షులు వసీం బేగ్,రంగనాథ, యువ నాయకులు రామకృష్ణారెడ్డి, నరేష్ రెడ్డి, రాణా ప్రతాప్ రెడ్డి, నాగభూషన్ రెడ్డి, ధను, తదితరులు పాల్గొన్నారు.





## మట్కా నిర్వాహకులు అరెస్ట్

### రూ.60,100 నగదు స్వాధీనం

**తాడిపత్రి మేజర్ న్యూస్:** పట్టణ పోలీసులు మట్కా నిర్వాహకులను ఆదివారం అరెస్టు చేశారు. పోలీసుల వివరాల మేరకు పట్టణంలోని శివాలయం పరిసర ప్రాంతాల్లో మట్కా నిర్వహిస్తున్న ముగ్గురుని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అలాగే వారి వద్ద నుంచి రూ. 60,100 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లుపట్టణ పట్టణ సిఐ ఆరోహణరావు తెలిపారు.

## రేపు మాంటిస్సోరి ఎలైట్ పాఠశాలలో జె వి వి మండలస్థాయి చెకుముకి సంబరాలు

**రాప్తాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గొల్లపల్లి దగ్గర ఉన్న మాంటిస్సోరి ఎలైట్ పాఠశాలలో జె వి వి మండలస్థాయి చెకుముకి సంబరాలు రేపు నిర్వహిస్తున్నట్లు జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి వీర్రాజు , మండల కార్యదర్శి భాస్కర్ ఒక ప్రకటనలో





తెలియజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం జే వి వి ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సంబరాలకు ముఖ్యఅతిథిగా శ్రీకృష్ణదేవరాయల విశ్వవిద్యాలయం రెక్టర్ జి వెంకటరాముడు హాజరవుతారని ఈ కార్యక్రమంలో 100 మంది విద్యార్థులకు ఒక టీం చొప్పున మండలంలోని ఏడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు,నాలుగు ప్రైవేట్ పాఠశాలల నుండి మొత్తం 18 టీం లు పాల్గొంటాయని,ప్రతి టీం లో 8,9,10తరగతికి చెందిన ముగ్గురు విద్యార్థులు ఇందులో ఉంటారని వారు అన్నారు.శాస్త్రీయ దృక్పథం పట్ల విద్యార్థులలో ఆసక్తి కలిగించాలనే లక్ష్యంతో జెవివి పనిచేస్తుందని, అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా చెకుముకి సంబరాలు కనిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు.



## జేసీ కి శాస్త్ర చికిత్స విజయవంతం

### ఎస్వీ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు,అన్నదానం

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి గత కొంతకాలంగా భుజం నొప్పితో బాధపడుతూ శాస్త్ర చికిత్స కోసం జర్మనీ కి వెళ్లారు. జర్మనీ హాస్పిటల్ లో శాస్త్రి చికిత్స విజయవంతమైనట్లు ఫోటోలు పోస్ట్ చేసి తాడిపత్రి ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీనివాసపురంలో ని శ్రీకృష్ణ వృద్ధాశ్రమం నందు టిడిపి నాయకులు ఎస్వి ప్రసాద్ రెడ్డి శ్రీకృష్ణుడికి ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వృద్ధులకు అన్నదానం చేశారు. అనంతరం ఎస్వీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జేసీ ప్రభాకర్ రెడ్డి జర్మనీలో శాస్త్ర చికిత్స విజయవంతమైన సందర్భంగా పట్టణ ప్రజల ఆనందం వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు. అలాగే ఆయన ఆయురారోగ్యాలతో భగవంతుని దీవెనలు కుటుంబ సమేతంగా ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జేసీ అభిమానులు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెగా హెల్త్ క్యాంపుకు అనూహ్య స్పందన..

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** కురుగుంట గ్రామ పరిధిలో ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 2, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో ఆరవ రోజు మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు.





కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ పతికి రమేష్ నారాయణ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పద్మశ్రీ విచ్చేసి హెల్త్ క్యాంపు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో విద్యార్థులు సేవా గుణాన్ని అలవర్చు కోవడానికి ఇలాంటి క్యాంపులు ఎంతో దోహదపడతాయని గ్రామీణ ప్రాంతంలో ఇలా హెల్త్ క్యాంపులు నిర్వహించి మంచి వైద్య సదుపాయాన్ని వారి ఇంటి చెంతకే అందించడానికి కృషి చేస్తున్న ఎన్ఎస్ఎస్ బృందానికి మరియు ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతు, ఈ క్యాంప్ లో పాల్గొన్న యువ డాక్టర్ల బృందాన్ని సేవలను కొనియాడుతూ.. ఇలాంటి గొప్ప కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషదాయకమని తెలిపారు. కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నాయకత్వం వహించగా వారి విద్యార్థుల బృందం, ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహాయ సహకారాలతో ఈ మెగా హెల్త్ క్యాంప్ నందు బిపి, కంటి పరీక్ష, దంత పరీక్ష, ఈసీజీ, రక్త పరీక్షలను మరియు సీజనల్ వ్యాధులకు పరీక్షల జరిపి గ్రామ ప్రజలకు వైద్యాన్ని మందులను ఉచితంగా అందించారు. కార్యక్రమంలో ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్, యువ డాక్టర్ల బృందం గరుగు బాలాజీ, జుగును, వేణుగోపాల్ రెడ్డి, అఖిల్ రెడ్డి, ఆప్తమాలిస్ట్ నాగేంద్ర, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ టెక్నీషియన్ తిప్పేస్వామి, గాయత్రి హాస్పిటల్ బృందం,ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు నాగ శివ, కే మహేంద్ర ,శిరీష, మంజుల వాణి, మరియు ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఫణి రాజ్ ,తేజస్విని, చంద్రశేఖర్ ,వెంకట సాయి ,హరిత , విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ పార్టీ స్థాపించినటువంటి టిడిపిలోనే ఊపిరి ఆగేంత వరకు కొనసాగిన కార్యకర్త దాసరి సంజీవప్ప

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** సీనియర్ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుండి తెదేపాలోనే కొనసాగుతూ తన తుది శ్వాస విడిచి విడిచేంతవరకు తెలుగుదేశం పార్టీలో కొనసాగిన దాసరి సంజీవప్ప మృతి పట్ల పలువురు మండల నాయకులు సంతాపం వ్యక్తపరిచారు.



కనేకల్ మండల పరిధిలోని మారంపల్లి గ్రామంలోని టిడిపి సీనియర్ కార్యకర్త దాసరి సంజీవప్ప అనారోగ్యం కారణంగా మరణించారు. మృతుడు సంజీవప్ప తెలుగుదేశం పార్టీలో సీనియర్ ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించినప్పుడు నుండి పార్టీలో చురుకుగా పాల్గొని తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు పనిచేసేవారు ఆయన అనారోగ్యంతో వయసు సహకరించకపోవడం వలన తన తుది శ్వాస విడిచేంతవరకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తగానే మరణించారు. దాతలు సంజీవప్ప మృతి పట్ల పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## సీఎం చంద్రబాబు నాయుడుకి వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని వినతి

**కదిరి, మేజర్ న్యూస్:** తలుపుల మండలం పెద్దన్నవారిపల్లి గ్రామంలోని నిర్వహించిన పేదల సేవలో ప్రజావేదిక కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా



ముఖ్యమంత్రిని బోయ వాల్మీకి, బోయ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బంగారు కృష్ణమూర్తి వాల్మీకి, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ దొనికొండ ఆనంద్, రాష్ట్ర అధికార ప్రతినిధి వాల్మీకి మేకల శివప్రసాద్ రాయ లసీమ జిల్లాల అధ్య క్షులు ముద్దుల చిన్న నరసింహులు, శ్రీ సత్య సాయి జిల్లా అధ్య క్షులు మల్లెం అశోక్ లు కలిశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు వాల్మీ కి, బోయలను ఎస్టీ జాబితాలో పున రుద్ధరణ చేయాలని సీఎంకి వినతి పత్రం సమర్పించారు. సీఎం చంద్రబాబు స్పందిస్తూ మీ సమస్య నాకు తెలుసు పరిష్క రిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని నాయకులు పేర్కొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అమిలినేని



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : మున్సిపాలిటీలోని దొడగట్ట గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు నల్లబోతుల రామదాసు ఆహ్వానం మేరకు పట్టణంలోని శ్రీనివాస కళ్యాణమంటపంలో జరిగిన వారి కుమారుడు దిలీప్ కుమార్ వెడ్స్ శిరీషల వివాహ వేడుకకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన వైసీపీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మెట్టు

కనేకల్లు, మేజర్ న్యూస్ : కణేకల్ మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామం గోవర్ధన్ రెడ్డి తేజస్వినిల వివాహానికి ఎర్రగుంట గ్రామంలో గ్రామం వరుని స్వగృహం నందు పాల్గొని పెద్దల సమక్షంలో ఒక్కటైనా మీ దాంపత్య జీవితం నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని నూతన దంపతులను రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ యువ నాయకులు, రాష్ట్ర వైసీపీ జాయింట్ సెక్రెటరీ మెట్టు విశ్వనాథ్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానంద రెడ్డి, మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి, ఆది సద్గురు ఫర్టిలైజర్ చంద్రశేఖర్ రెడ్డి, రచ్చు మరి హళ్లి నాగరాజు, చిన్న శర్మాస్, చిక్కన్న, వంద్రప్ప, సర్పంచులు, నాయకులు కార్యకర్తలు, అనుబంధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన గృహప్రవేశానికి హాజరైన డీలర్ల సంఘం

కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు కేంద్రంలోని రైస్ గోడౌన్ లో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న ప్రదీప్, ఓబుగానపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గృహ ప్రవేశం కార్యక్రమానికి ప్రదీప్, ఆహ్వానం మేరకు కంబదూరు మండల డీలర్లు సంఘం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కంబదూరు మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు రఫీ, డీలర్లు, యుగేందర్, డిష్ శీన, తిప్పేస్వామి, ప్రసాద్, రామంజి, తదితరులు పాల్గొన్నారు.
%భక్త కనకదాసు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి సర్వం సిద్ధం

## ఇంపాల స్వీట్ స్టాల్ ప్రారంభోత్సవం

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలోని రైల్వే రోడ్డు నందు నూతన ఇంపాల స్వీట్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ ఏపీ ఆగ్రోస్ చైర్మన్ నవీన్ నిశ్చల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంపాలా స్వీట్స్ షాప్ యజమాన్యం బ్రదర్స్ నవీన్ నిశ్చల్ కు పూల బొకే అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం షాప్ ప్రారంభోత్సవం సందర్భంగా ఇంపాల బ్రదర్స్ కు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంపాలా స్వీట్స్ షాప్ యజమాన్యం తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చెరువులో తెప్ప తిరుణాల మహోత్సవ

# కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

### బండారు కుటుంబం ఆధ్వర్యంలో

### దుర్గా దీపోత్సవ ఘాట్ ప్రారంభం




శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని శ్రీ రంగరాయల చెరువు యందు కార్తీక మాసం సందర్భంగా తెప్ప తిరుణాల మహోత్సవ కార్యక్రమం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మార్కెట్ యార్డు చైర్మెన్ దండు శ్రీనివాసులు,ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కుటుంబ సభ్యులు టీడీపీ సీనియర్ నాయకులు బండారు లీలావతి, బండారు రవి కుమార్ మరియు బండారు కిన్నెర శ్రీ,సాయి పవన్ లు పాల్గొన్నారు. మొదటగా శ్రీ దుర్గాంజనేయ స్వామి దేవాలయం సమీపంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా దీపోత్సవ ఘాట్ ని వారు ప్రారంభించారు. శ్రీ సీతారామ లక్ష్మణ,శ్రీ గోల్కొండ వెంకటరమణ,శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి,శ్రీ భవాని,శంకర స్వాములను శ్రీ రంగ రాయల చెరువులో తెప్ప యందు ఉంచి, తెప్పోత్సవ సంబరాలలో భాగంగా తెప్పపై వుంచి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామ పురవీధులలో స్వాముల వారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెరువు ఆయకట్టు చైర్మెన్ బోయ సత్యనారాయణ,మత్స్యకార సంఘం ప్రెసిడెంట్ బెస్త వెంకట నారాయణ మరియు వివిధశాఖల అధికారులు,స్వాములవారి భక్తాదులు, నియోజకవర్గ టీడీపీ నాయకులు,కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# స్నేహం మాయలో సైబర్ వల

### తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్న అనంతపురం యువకులు

*!!స్నేహం కాదు ,సైబర్ వల!!*
*!!ఒక అకౌంట్ కోసం కాదు,*
*నీ భవిష్యత్తు కోసం ఆలోచించు!!*

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్: స్నేహం.. నమ్మకం.. డబ్బు ప్రలోభం! ఈ మూడు కలిస్తే ఎంత ప్రమాదమో అనేక యువకులు తమ అనుభవంతో ఇప్పుడు తీవ్ర ఆవేదనతో తెలుసుకుంటున్నారు. చదువు, భవిష్యత్తు, కుటుంబం అన్నీ పక్కన పెట్టి, స్నేహితుడు అనే నమ్మకంతో అకౌంట్లు ఇవ్వడం వల్ల తమ జీవితాలను చీకటిలోకి నెట్టుకుంటున్నారు అనంతపురం యువత.



స్నేహితుడు "నీ పేరుతో ఒక అకౌంట్ చేయించు రా!!నా ఫ్రెండ్ డబ్బులు వేస్తాడు, నీ నెంబర్‌తో లింక్ చేయి, నీకు 50 వేలు ఇస్తా" అని చెప్పడంతో స్నేహం మత్తులో ఓ అనంతపురం యువకుడు అకౌంట్ చేయించాడు. కొద్ది రోజుల్లోనే ఆ అకౌంట్లో 12 లక్షల రూపాయలు జమ అయ్యాయి. తర్వాత "అకౌంట్ క్యాన్సిల్ చేయి" అన్న స్నేహితుడు కనిపించకుండా పోయాడు!!

కొద్ది రోజులకే పోలీసుల దర్యాప్తు ఆ యువకుడి ఇంటికొచ్చింది. "ఈ అకౌంట్‌లో సైబర్ నేరగాళ్లు పెద్ద మొత్తంలో డబ్బులు మోసం చేశారు, మీరే వాటిని ట్రాన్స్ఫర్ చేశారు" అని పోలీసుల ప్రశ్నలకు అతను బిక్కముఖం పెట్టాడు. "నాకు ఏమీ తెలియదు, స్నేహితుడు చెప్పాడు" అన్నా పోలీసుల విచారణ ఆగలేదు.

ఇలాంటి సంఘటనలు అనంతపురంలో ఒక్కటే కాదు,వందల సంఖ్యలో ఉన్నాయి. సాయినగర్‌కు చెందిన ఓ యువకుడిని కూడా ఇలాగే మరో విద్యార్థి మభ్యపెట్టి అకౌంట్ చేయించి, ఆ అకౌంట్ ద్వారా ఐదు లక్షలు ట్రాన్స్ఫర్ చేశారు. ముఖ్యంగా ఈ సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతులు అవలంబిస్తున్నారు. "మీ అకౌంట్‌లో ఉన్న డబ్బు సిబిఐ సీజ్ చేస్తుంది", "మీరు తప్పు చేశారు" అంటూ భయపెట్టి, మోసం చేసి, ప్రజల అకౌంట్ల నుంచి డబ్బులు ఎత్తేస్తున్నారు. ఇటీవల మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక రిటైర్డ్ జిల్లా ఉద్యోగిని నీ, ఇలాగే మోసం చేయడానికి ప్రయత్నించగా, ఆయన తన కుమారుడికి చెప్పడంతో బురఖా తెరలేచింది. సైబర్ గ్యాంగ్ అక్కడితో మాయమైపోయింది. ధర్మవరానికి చెందిన మరో వ్యక్తిని సైతం ఇలాంటి అకౌంట్ మోసంలో పోలీసులు కేసు నమోదు చేసి తీసుకెళ్లారు.

సోషల్ మీడియా, ఫోన్ కాల్స్, స్నేహితుల పేర్లలో దాగి ఉన్న ఈ సైబర్ నేర వలలో చిక్కుకుంటే భవిష్యత్తు పాడు అవుతుంది.

**సామాజిక స్పృహ!!**

యువకులు గుర్తుంచుకోవాల్సిన విషయం,
ఏ వ్యక్తికీ మీ బ్యాంక్ అకౌంట్, మొబైల్ నెంబర్, ఓటిపి, ఇవ్వకండి.
స్నేహం పేరుతో అకౌంట్లు ఓపెన్ చేయడం నేరం.
పోలీసుల సలహా తీసుకోకుండా ఏ ఆన్‌లైన్ లావాదేవీ చేయొద్దు

**స్నేహం మత్తు క్షణికం: భవిష్యత్తు శాశ్వతం!!**

అనవసర నమ్మకాలతో తమ బంగారు భవిష్యత్తును సైబర్ నేరగాళ్లకు అర్పించకండి.
సమాజం మిమ్మల్ని ఎదురు చూస్తోంది, తెలివిగా, జాగ్రత్తగా ఉండండి.

**ముఖ్యంగా యువకులకు గుర్తుంచుకోవాల్సిన అంశాలు!!**

స్నేహం కాదు సైబర్ వల!
ఒక అకౌంట్ కోసం కాదు, నీ భవిష్యత్తు కోసం ఆలోచించు
నమ్మకం అమ్మకానికి లేదు, అకౌంట్ ఇవ్వవద్దు!
ఫ్రెండ్ కాక ఇది ఫ్రాడ్ ,ఎందుకంటే డబ్బు తిరిగి రాదు
ఓటిపి, పాస్‌వర్డ్ లేదు ,అప్పుడు మాత్రమే సురక్షితం
స్నేహితుడి కోసం అకౌంట్ కొట్టకు, జీవితం కోల్పోతావు
ఊహించకపోతే క్షణిక నష్టమే, జాగ్రత్త పడితే భవిష్యత్తే రక్షితం
డబ్బు కావాలంటే పత్రాలు కావాలి,మీరు ఇవ్వకండి మీ ఖాతా!
స్నేహం మత్తు, జరిగింది నష్టము, ఒకే మార్గం: అభ్యాసం, జాగ్రత్త
మొబైల్ లింక్ పెట్టొద్దు, భవిష్యత్తు నిలిపి పెట్టొద్దు
నమ్మకాన్ని డిజిటల్‌కి పూల్చకండి,అకౌంట్ ఇచ్చేదంటే జాగ్రత్త చిక్కు
స్నేహం కోసం కాదు, నియమాలు పాటించు, డ్రాప్ చేయు స్కామ్!
పై అంశాలు జాగ్రత్తగా పాటిస్తే యువకుల తమ బంగారు భవిష్యత్తును పోగొట్టుకోకుండా ఉండే అవకాశం ఉంది.

## సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

తాడిపత్రి, మేజర్ న్యూస్: ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించారు. పట్టణంలోని స్వామి వివేకానంద పాఠశాలలో పుట్లూరు మండలం గోపురాజుపల్లి గ్రామానికి చెందిన దినసరి కూలి చేసుకుంటూ జీవనం సాగిస్తున్న జయ రంగారెడ్డి రోడ్డు ప్రమాదంలో కాలు విరగడం జరిగింది. బాధితుడు అనంతపురంలోని ప్రైవేట్ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్నారు. కాలు విరగడంతో ఆపరేషన్ కొరకు ఐదు లక్షల రూపాయలు ఖర్చవుతుంది అని వైద్యుల నిర్ధారించారు. ఈ విషయం సేవా సంస్థ దృష్టికి రావడంతో వారి యొక్క ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని రంగారెడ్డి భార్య అయిన బయమ్మ కి 20వేల రూపాయలు ఆదివారం ఇవ్వడం ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గురప్ప,అధ్యక్షులు రామాంజనేయులు,ప్రధాన కార్యదర్శి రామేశ్వర్ రెడ్డి, కన్వీనర్ దోగురు శ్రీహరి, వర్కింగ్ ప్రెసిడెంట్ నారుబోయినశంకర్, ట్రెజరర్ రంగయ్య,ఉపాధ్యక్షులు కుమారస్వామి,సభ్యులు లక్ష్మీనారాయణ, వెంకటయ్య, హరి నారాయణ, విజయ్ కుమార్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, పాల్గొన్నారు.





### నారా లోకేష్

## ప్రత్యేక టీమ్ తో ధర్మతేజ అన్న

కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : విద్యాశాఖ మంత్రి లోకేష్ కార్యక్రమానికి సభా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ధర్మతేజ నారా లోకేష్ ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ అభిమానులకు కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చూడాలని సురేంద్రబాబు ఆదేశాల మేరకు ధర్మతేజ సభా ప్రాంగణానికి విచ్చేసి అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని పేర్కొన్నారు.ఆ




### విద్యార్థులకు చదువుతో పాటు
# సామాజిక స్పృహ ఉండాలి
### ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ముగింపులో ప్రిన్సిపాల్

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** తల్లిదండ్రుల ఆశలు, తమ ఆశయాల మేరకు ఇష్టంతో కష్టపడి చదివే విద్యార్థులకు విద్యతో పాటు సామాజిక స్పృహ ఎంతో అవసరమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డా. విజయలక్ష్మి అన్నారు. మండలంలోని 74 ఉడేగోళం గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు నిర్వహించిన 7 రోజుల ప్రత్యేక శిబిరం ముగింపు సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆమె తో పాటు శ్రీ మద్దానేశ్వర స్వామి దేవాలయ ఆలయకమిటీ చైర్మెన్ బసవరాజు, గ్రామ సర్పంచ్ దురుగమ్మ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. 7 రోజులుగా గ్రామంలోను మరియు మద్దానేశ్వర స్వామి రోడ్డు ఇరుపక్కల చేసిన శ్రమదానం పై విద్యార్థులను ఆమె తో పాటు ముఖ్య అతిథులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు హేమలత, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు జయణ్ణ, కూల్ డ్రింక్ అప్పాజి, ధరణేష్, గోవిందప్ప, ఉలుగప్ప, నగేష్, కళాశాల అధ్యాపకులు వీరేష్, శ్రీనివాసులు, ఎర్రన్న సుబ్రహ్మమణ్యం స్వామి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఓబుళేస్ పాల్గొన్నారు.

## ఏకపక్ష సస్పెన్షన్ న్యాయ సూత్రాలకు విరుద్ధం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా విద్యాశాఖలో గుమ్మగట్ట ఎంఈఓ 2 గా పనిచేస్తున్న రామచంద్రను ఏకపక్ష సస్పెన్షన్ సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వీఎం రవిశంకర్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎన్జీవో కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన రామచంద్ర చెన్నైకొత్తపల్లి మండలం న్యామద్దల పాఠశాల హెడ్మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న సమయంలో.. నాడు నేడు పనులలో అవినీతికి పాల్పడ్డారని విద్యాశాఖ అధికారులు సస్పెన్షన్ విధించారని, అయితే అవినీతి పై పూర్తిస్థాయి విచారణకు గడువు ఇవ్వాలని కోరిన గడువు ఇవ్వకుండా, ఆయన వివరణ తీసుకోకుండా ఏకపక్షంగా ఎస్సీ సామాజిక వర్గం చెందిన రామచంద్రపై సస్పెన్షన్ సరైంది కాదని, వెంటనే రామచంద్ర పై సస్పెన్షన్ ను ఎత్తివేయాలని వారు విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సలహాదారు సుబ్బన్న పాల్గొన్నారు.

## కిశోరి వికాసం పై అవగాహన కార్యక్రమం
### హాజరైన సిడిపిఓ నాగమల్లేశ్వరి

**మడకశిర, రూరల్ న్యూస్:** బాలికలు విద్యతో పాటు కిశోరి వికాసం పై అవగాహన పెంచుకోవాలని సిడిపిఓ నాగమల్లేశ్వరి తెలిపారు. మండల పరిధిలోని సిద్దిగిరి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కిశోరివికాసం,బాల్యవివాహాలు వ్యాయామం, గర్భ క్యాన్సర్, పౌష్టికాహారము తదితర వాటిపై బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు బాల్య వివాహాలను అరికట్టేందుకు కృషి చేయాలన్నారు. బాలికలు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్న స్థాయికి ఎదగాలన్నారు.18 ఏళ్లు నిండిన తర్వాత వివాహాలు చేసుకోవాలన్నారు. పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యమని ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు.అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లీలావతి ఉపాధ్యాయులు అంగన్వాడి కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



### ఇది మహా పెద్ద కుట్ర అంటున్న
# ప్రజాశక్తి హరి ప్రసాద్

**- స్మశానంలో పడి ఉన్న శవాలు బతికున్నప్పుడు అనుకునేవాళ్లు మేం లేకపోతే ఈ ప్రపంచం ముందుకు కొనసాగదు అని అనేవారు కానీ ప్రపంచంలో ఎవరున్నా లేకున్నా ప్రపంచం నడుస్తూనే ఉంటుంది**

**- తప్పుని మండలంలో ఉన్న ఉపాధ్యాయులు గట్టిగా అరిసినంత మాత్రాన నిజం అయిపోతుందా?**

**పరిగి మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా పరిగి మండలంలో ఉపాధ్యాయులు ప్రజాశక్తి హరి ప్రసాద్ పై ( విలేకరి) దాడి చేశారు అని పరిగి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు దీనికి ఉపాధ్యాయులు కూడా విలేకరిపై ఫిర్యాదు చేశారు. ఎంఈఓ లక్ష్మీదేవికి పాత్రికేయుల సమక్షంలో మొదటిరోజు దాడి చేశారు అన్న విషయంపై పాత్రికేయుల సంఘాల తరపున ఫిర్యాదు చేశారు అదేరోజు సాయంకాలం ఆ పాఠశాలకు సంబంధించిన టీచర్లను పిలిపించి విచారణ చేస్తామని తెలిపారు అయితే ఆ టీచర్లతో కలిపి మండలంలో ఉన్న టీచర్లను సాయంకాలం పిలిపించి ప్రత్యేక యమ అర్జెంటు మీటింగ్ నిర్వహించారు. పాత్రికేయులు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు అక్టోబర్ 31 అదేరోజు రాత్రి. నవంబర్ ఒకటో తేదీన ఎంఈఓ లక్ష్మీదేవి ఎంఈఓ -2 శేషాచలం ప్రజాశక్తి హరిప్రసాద్ ఫిర్యాదు మేరకు నరసాపురం స్కూల్ ని సందర్శించారు గ్రామస్తులతో వివరణ తీసుకొని ఇది అసత్యమని వాట్సప్ గ్రూపులలో



తెలియజేశారు. ఇక్కడ నరసాపురం హైస్కూల్లో నాలుగు కెమెరాలు ఉన్నాయి ఈ కెమెరాలలో రికార్డ్ అయిన వీడియోలను ఎందుకు తీపించలేదు . వీళ్ళు తప్పులనీ కప్పుపుచ్చుకోవడం కోసం పాఠశాలలో ఉన్న కెమెరా వీడియోలను కలెక్టర్ కానీ ఉన్నత అధికారులకు చూపించలేకపోయారు అడిగితే వాటి పైన ఫోకస్ చేయలేదు అంటున్నారు. ఏ విధంగా చూసినా 8 సంవత్సరాలుగా పరిగి మండలంలో ఎంఈఓ ఉండడంతో ఉపాధ్యాయులకు అనుకూలంగా మాట్లాడుతున్నారు తప్ప నిజంగా విద్యార్థులు తల్లిదండ్రులు తెలియజేసే సమస్యలపై కాకుండా ఉపాధ్యాయుల తప్పులను కప్పిపుచ్చడం కోసం పనిచేస్తున్నట్టుంది. పరిగి మండలంలో పాత్రికేయులు విద్యాశాఖకు సంబంధించి ఎన్నో కథనాలను ప్రజలకు నమ్మకం కలిగేలా నిజాయితీగా ప్రచురించారు వాటిని మరిచిపోయి ఈరోజు దళిత హరిప్రసాద్ దళిత జాతికి చెందిన ఉపాధ్యాయునితో కేసులు పెట్టించి ఉపాధ్యాయులకు అండగా నిలుస్తున్నారు అని స్పష్టంగా అర్థం అవుతుంది. నిజంగా విలేకరి తప్పు చేసి ఉంటే ఉపాధ్యాయులు పాఠశాలలో రికార్డ్ అయిన వీడియోలను ఎందుకు తీపించలేదు. మండలంలో ఉన్న ఉపాధ్యాయులు అబద్దాన్ని గట్టిగా అరిచినంత మాత్రాన నిజం కాదు! అని ప్రజాశక్తి హరి ప్రసాద్ తెలిపారు.

## రుద్రంపేటలో కోటి సంతకాల సేకరణ
### సంతకాలు చేయించిన ఎంపీటీసీ మహబూబ్ బి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయితీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్ సాధిక్

ఎంపీటీసీ. మహబూబ్ బీ



**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 02, రుద్రంపేట అనంతపురం(అర్బన్):** ఈరోజు రుద్రంపేట పంచాయతీ సైపుల్ల కాలనీ నందు వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు ఎంపీటీసీ మహబూబ్ బీ ఆధ్వర్యంలో కోటి సంతకాల ప్రజా ఉద్యమముకార్యక్రమం జరిగినది. ప్రభుత్వ వైద్య విద్యను కూటమి ప్రభుత్వం ప్రైవేటుపరం చేసి పేద విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేయాలని చూస్తోందని వారు తెలియజేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ రాష్ట్రంలో తన నియంతృత్వ పాలనను కొనసాగిస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి ఆదేశాలతో పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు ఎంఎస్ ఎస్ సాదిక్ వలి, నాగరాజు, శిక్షావలి, షాషావలి, నాగమణి, ఆరిఫా, పాల్గొన్నారు.

## నారా రోహిత్ దంపతులను మర్యాదపూర్వకంగా కలిసిన తెదేపా క్లస్టర్ కన్వీనర్ పి మురళి బాబు



**మడకశిర మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమ్ముడు నారా రామ్మోహన్ నాయుడు కుమారుడు సినీ హీరో నారా రోహిత్ దంపతులను ఆదివారం తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం నారావారి పల్లి గ్రామంలో నారా రోహిత్ శ్రీ లీల నూతన దంపతులను క్లస్టర్ కన్వీనర్ మురళి బాబు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ ఆయన నూతన దంపతులకు పుష్ప గుచ్ఛం అందచేసి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

## గుడిబండ ఎం జె పి ప్రిన్సిపాల్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన మంజుల..



**గుడిబండ ,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఎం జె పి బాలికల కళాశాల ప్రిన్సిపాల్ గా మంజుల పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇదే ఎం జె పి కళాశాలలో హిందీ ఉపాధ్యాయరాలుగా విధులు నిర్వహించిన ఆమెను ప్రభుత్వం కళాశాల ప్రిన్సిపాల్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆమె గుడిబండ ఎం జె పి బాలికల కళాశాల ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన భోజన వసతి తో పాటు నాణ్యమైన విద్యను అందించి రాబోయే పదవ తరగతి పరీక్ష లో 100% ఉత్తీర్ణత శాతం సాధించడానికి తమ వంతు కృషి చేస్తానని ఆమె విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్ మంజుల భరోసా కల్పించారు.

# చంద్రబాబుది దుర్మార్గ పాలన
### బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు రామాంజనేయులు వ్యాఖ్య



**హిందూపురం మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రస్తుత ప్రభుత్వం దుర్మార్గమైన పాలన కొనసాగిస్తోందని హిందూపురం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు రామాంజనేయులు తీవ్ర స్థాయిలో విమర్శించారు. మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్టు విషయాన్ని ఖండిస్తూ ఆయన ప్రజల ముందుకి ఎదురొచ్చారు. ఈ సందర్భంగా రామాంజనేయులు బహిరంగంగా వీడియో ద్వారా స్పందించి, జోగి రమేష్ మీద అక్రమ లిక్కర్ కేసు పూర్తిగా కక్షపూరిత రాజకీయాల ఫలితమని అన్నారు.రామాంజనేయులు మాట్లాడుతూ, “జోగి రమేష్ తన భార్యా బిడ్డలు, అమ్మవారు సాక్షిగా తమకు అక్రమ లిక్కర్ వ్యవహారాలతో ఏమాత్రం సంబంధం లేదని స్పష్టంగా చెబుతున్నా, ఉదయం 5 గంటలకే ఎక్సైజ్ పోలీసులు ఆయనను అక్రమంగా అరెస్ట్ చేయడం చంద్రబాబు ప్రభుత్వ ధారుణ పాలనకు నిదర్శనం” అని ఆరోపించారు.అతను ఇంకా మాట్లాడుతూ, “ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబు పాలనలో అక్రమ మద్యం సరఫరా చెలరేగిపోతోంది. అలాంటి పరిస్థితుల్లో నిర్దోషులను అరెస్ట్ చేసి ప్రజామనసుల్లో భయాన్ని సృష్టించే ప్రయత్నం చేస్తుండడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం. పలాసలో ఇటీవల చోటుచేసుకున్న మద్యం దుర్ఘటనలో ఎంతోమంది చనిపోయినా దానిని పక్కదారి పట్టించేందుకు జోగి రమేష్ పై కేసు మోపటం దుర్మార్గ చర్య” అని అన్నారు.రామాంజనేయులు మరోవైపు పేర్కొంటూ, “మాజీ మంత్రి జోగి రమేష్ అక్రమ అరెస్టును తీవ్రంగా నిరసిస్తూ, మా ఇన్‌చార్జ్ దీపికా వేణు రెడ్డి ఆదేశాల మేరకు హిందూపురం బీసీ సెల్ తరఫున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతాము. ప్రజలకు నిజానిజాలపై అవగాహన కల్పించే దిశగా పోరాడతాము” అని స్పష్టం చేశారు.అలాగే ఆయన చంద్రబాబుకి హెచ్చరిక జారీ చేస్తూ, “రాష్ట్ర అభివృద్ధిని విస్మరించి కక్షపూరిత రాజకీయాలకు పాల్పడటం సరైంది కాదు. ఈ విధమైన చర్యలతో ప్రజలను మోసం చేయడం వల్ల వచ్చే ఎన్నికల్లో ప్రజలు బదులు చెబుతారు. మరో మూడేళ్లలో జగన్మోహన్ రెడ్డి తప్పకుండా సీఎం కుర్చీపై తిరిగి కూర్చుంటారు” అని ధీమా వ్యక్తం చేశారు.సమాజ న్యాయం కోసం, అబద్ధపు కేసుల మీద పోరాటం కొనసాగిస్తామని రామాంజనేయులు పునరుద్ఘాటించారు.